
మరో జన్మంటే.. నీ హృదయంగా పుడతా
నటికి ఆర్థిక నేరగాడు ప్రేమలేఖ
మిగతాది 8లో

తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY

ఇదండీ..కబురు..




సంపుటి : 23 సంచిక : 62 | శనివారం ఫిబ్రవరి 15 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల -5

# కాంగ్రెస్ బలం..బలగం
# అంతా యూత్ కాంగ్రెస్సే



- చంద్రబాబు, కెసిఆర్ మూలాలు యూత్ కాంగ్రెస్ నుంచే
- తెలంగాణలో అధికారంలోకి రావడంతో యూత్ కృషి
- కష్టపడి పనిచేస్తే పదవులు అవే వస్తాయి
- యూత్ కాంగ్రెస్ నేతల బాధ్యతస్వీకరణలో సిఎం రేవంత్

**కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి14:**
ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్‌పై ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. చందరబాబు, కెసిఆర్ లాంటి వారంతా యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారేనని అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన యువజన కాంగ్రెస్ నేతల ప్రమాణస్వీకార కార్యక్రమానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు, కేసీఆర్ యూత్ కాంగ్రెస్ నుంచే వచ్చారని.. వీరితో పాటు పార్టీలోని అగ్ర నాయకులు అంతా యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారేనని.. అది యూత్ కాంగ్రెస్‌కు ఉన్న పవర్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ బలం, బలగమని.. యూత్ కాంగ్రెస్ శక్తి ఏమిటో మాకు తెలుసని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జక్కిడి శివచరణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మిట్టపలి వెంకటేష్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కష్టపడి పని చేస్తే పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని.. అనిల్ యాదవ్, బల్మూరి వెంకటే ఇందుకు నిదర్శమని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వీరిద్దరికి పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. కొందరు పదవులు రావడం లేదని నిరాశ చెందుతున్నారు.. టైమ్ వచ్చినప్పుడు అవకాశాలు వస్తాయి.. ఎవరూ పోరాటం ఆపొద్దని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయనంత రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసి చూపించామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం.. భూమి లేని వ్యవసాయ కూలీలకు రైతు ఆత్మీయ భరోసా కింద ర.12 వేలు ఇస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవం కోసం ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్రూమ్ పేరుతో కేసీఆర్ ఊరించి మోసం చేశారని.. ఆయన మోసం చేశారు కాబట్టే ప్రజలు మనకు అధికారం ఇచ్చారని అన్నారు. ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని.. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ దేనని అన్నారు. మాకు పాలనే సరిపోతుందని.. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మీరే తీసుకెళ్లాలని సూచించారు.

మిగతాద్ది 2 లో



## కుల గణన పేరుతో కుటిల రాజకీయాలు చేస్తున్నారు

- హరీశ్‌రావు, కాంగ్రెస్ నేతలపై కులగణన పేరుతో కుటిల రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.
- రేవంత్ రెడ్డి చేసిన "కేసీఆర్‌కు సమాజంలో జీవించే హక్కు లేదని" అనే వ్యాఖ్యలను హరీశ్‌రావు ఖండించారు.
- "రేవంత్ ఇలాగే మాట్లాడితే సమాజంలో ఉండటానికి అర్హుడు కాదు" అని ఆయన అభిప్రాయపడ్డారు.

**కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి14:**
కులగణన పేరుతో కాంగ్రెస్ నేతలు కుటిల రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కులగణన సర్వేలో పాల్గొనని వారిని సమాజం నుంచి బహిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను హరీశ్‌రావు తిప్పి కొట్టారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా విమర్శలు సంధించారు."కేసీఆర్‌కు సమాజంలో జీవించే హక్కు లేదని రేవంత్ అంటున్నారు. తెలంగాణను ఆవిష్కరించిన కేసీఆర్‌ను బహిష్కరిస్తారా? సమాజంలో జీవించే హక్కు ఎవరికి లేదో ప్రజలను అడుగుదామా? కొడంగల్ లేదా కొండారెడ్డిపల్లిలో అడుగుదామా? రాహుల్ గాంధీ మీద కోపాన్ని కేసీఆర్ మీద చూపిస్తే ఎట్లా? తెలంగాణ గతిని మార్చిన కేసీఆర్ స్థానం ప్రజల గుండెల్లో పదిలం. రేవంత్ ఇలాగే మాట్లాడితే సమాజంలో ఉండటానికి అర్హుడు కాదు. మా బహిష్కరణ కాదు.. రేవంత్ నిష్క్రమణకు సమయం వస్తోంది. బహిష్కరించాల్సి వస్తే ప్రజలను మోసం చేసిన సీఎంను చేయాలి. ముఖ్యమంత్రిగా ఎవ్వరూ గుర్తించడం లేదని ఉనికి చాటుకోవడానికి కేసీఆర్‌పై ప్రేలాపనలా? కేసీఆర్‌ను తిడితే ఒక్క రోజు హెడ్ లైన్స్‌లో ఉంటావేమో.. కానీ తెలంగాణ చరిత్ర గతిని మార్చిన కేసీఆర్ స్థానమే ప్రజల హృదయాల్లో పదిలం" అని హరీశ్‌రావు పేర్కొన్నారు.



## ఆ పని బీజేపీ ఎంపీలు చేస్తే నేనే సన్మానిస్తా.. జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు

- బీజేపీ ఎంపీ రఘునందన్ రావుపై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- "ఐటీఐఆర్ ఫుల్ ఫామ్ ముఖ్యమా, ఐటీఐఆర్ ముఖ్యమా?" అని ఆయన ప్రశ్నించారు.
- రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాక "ఐటీఐఆర్‌కు కొబ్బరికాయ కొట్టిస్తా" అని జగ్గారెడ్డి అన్నారు.

**కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి14:**
బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. 'నాకు ఐటీఐఆర్ ఫుల్ ఫాం తెలియదు.. నేను రఘునందన్ అంత చదువుకోలేదు.. ఐటీఐఆర్ ఫుల్ ఫాం తెలియకున్నా.. దాని వల్ల రాష్ట్రానికి కలిగే లాభాలు తెలుసు.. గతంలో సంగారెడ్డిలో ఐఐటీ పెట్టాలనుకుంటున్నానని వైఎస్ అన్నారు.. ఆ రోజు నాకు ఐఐటీ అంటే ఏమిటో తెలియదు.. సీఎం అడిగారంటే ఇంపార్టెంట్ అని వెంటనే ఓకే చెప్పాను.. ఐటీఐఆర్ మీద కంటే ప్రజల జీవితాలపై నాకు అవగాహన ఎక్కువ' అని జగ్గారెడ్డి అన్నారు.రఘునందన్‌కు చదువు అహంకారం నేర్పిందని సీరియస్ అయ్యారు. ఐటీఐఆర్ ఫుల్‌ఫామ్ ముఖ్యమా.. ఐటీఐఆర్ ముఖ్యమా అని ప్రశ్నించారు. రాహుల్ ప్రధాని అయ్యాక ITIR కు కొబ్బరికాయ కొట్టిస్తా అని కీలక ప్రకటన చేశారు. అంతలోపు బీజేపీ ఎంపీలే ఐటీఐఆర్ తీసుకొస్తే స్వయంగా నేనే వారికి సన్మానం చేస్తానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం.. మోడీ దుకాణం సర్దేయడం కూడా ఖాయమని జగ్గారెడ్డి జోస్యం చెప్పారు.

## అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం



- పదేళ్ల బిఆర్ఎస్, యేడాది కాంగ్రెస్‌తో ఒరిగిందేమీ లేదు
- డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణకు మేలు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలన్న కిషన్ రెడ్డి

2 లో

**కబురు న్యూస్,సంగారెడ్డి,ఫిబ్రవరి14:**
తెలంగాణలో అప్పులతో ప్రభుత్వం నడుస్తోందని, అప్పులు లేనిదే కదలలేని స్థితికి చేరిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు.

## ఓడిపోతానని ఆరు నెలల ముందే తెలుసు: ఎర్రబెల్లి

**కబురు న్యూస్,తొర్రూరు,ఫిబ్రవరి14:**
శాసనసభ ఎన్నికల్లో ఓడిపోతానని తనకు ఆరు నెలల ముందే తెలుసని.. కేసీఆర్ ప్రోత్సాహంతోనే పోటీచేశానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రాష్ట్రాన్ని కేసీఆర్ పదేళ్లు దార్శనికతతో పాలించారని, 15 నెలల్లోనే కాంగ్రెస్ అన్ని రంగాల్లో దివాలా తీయించిందని విమర్శించారు.



2 లో

## తెలంగాణ ఆర్టీసీకి ప్రకటనల పేరుతో రూ.21.72 కోట్ల మోసం

**కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి14:**
గో రూరల్ ఇండియా ఆస్తులను ఈడీ అధికారులు అటాచ్ చేశారు. ఆ సంస్థకు చెందిన రూ.6.47 కోట్ల విలువైన స్థిరాస్తులను తాత్కాలికంగా జప్తు చేశారు. తెలంగాణ ఆర్టీసీ బస్సులపై ప్రకటనల ప్రదర్శనకు గో రూరల్ ఇండియా సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది.




2 లో

## ప్రజల రవాణాపర సమస్యలకు పరిష్కారం చూపాలి



మిగతాది 2లో

- రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన కల్పించాలి
- నూతనంగా నియమితులైన ఆర్‌టిఎ సభ్యులకు మంత్రి పొన్నం సూచన

**కబురు న్యూస్,హైదరాబాద్,ఫిబ్రవరి14:**
నూతనంగా నియమితులైన ఆర్‌టిఎ సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా నియమైకమైన వారితో సమాచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

# 'సుప్రీం' బోనులో ఈసీ

ఎన్నికల షెడ్యూల్ ప్రకటన సందర్భాల్లో తప్ప వినబడని ఎన్నికల సంఘం(ఈసీ) పేరు ఇటీవలి కాలంలో తరచు వార్తల్లోకెక్కుతోంది. ఎన్నికల నోటిఫికేషన్ మొదలుకొని ప్రచారం వరకూ... ఆ తర్వాత ఎన్నికల్లో పోలైన వోట్ల శాతం, వాటి లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకూ అన్ని దశల్లోనూ ఈసీపై నిందలు తప్పటం లేదు. తాజాగా ప్రజాతంత్ర సంస్కరణల సంఘం (ఏడీఆర్) దాఖలు చేసిన పిటిషన్‌ను మంగళవారం విచారిస్తున్న సందర్భంగా ఈవీఎంల పరిశీలన ప్రక్రియ అమల వుతుండగా వాటి డేటాను తొలగించవద్దని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించాల్సి వచ్చింది.నిరుడు ఏప్రిల్‌లో ఈ విషయమై ఇచ్చిన ఆదేశాలను సరిగా అర్థం చేసుకుని, సక్రమంగా పాటిస్తే ఇలా చెప్పించుకోవాల్సిన స్థితి ఈసీకి ఉండేది కాదు. ఈవీఎంలనూ, దానికి అనుసంధానించి వుండే ఇతర యూనిట్లనూ భద్రపరిచే విషయమై సుప్రీంకోర్టు అప్పట్లో కీలక ఆదేశాలిచ్చింది. అవి సరిగా పాటించటం లేదని ఏడీఆర్ మరోసారి కోర్టును ఆశ్రయించింది. ఎన్నికల్లో పరాజితులై 2, 3 స్థానాల్లో నిలిచిన అభ్యర్థులు కనుక ఆ ఎన్నికను సవాలు చేసిన సందర్భాల్లో తనిఖీ చేయడానికి అనువుగా ఈవీఎంలతోపాటు, వాటిలో పార్టీల గుర్తులను లోడ్ చేయటానికి ఉపయోగించే సింబల్ లోడింగ్ యూనిట్ (ఎస్ఎల్‌యూ)లను సైతం 45 రోజులపాటు భద్రపరచాలని సుప్రీంకోర్టు ఈసీని ఆదేశించింది.ఎన్నికల ఫలితంపై న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేయటానికి పరాజిత అభ్యర్థులకుండే 45 రోజుల వ్యవధిని దృష్టిలో పెట్టుకుని ధర్మాసనం ఇలా ఆదేశించింది. అసెంబ్లీ నియో జకవర్గ పరిధిలోని 5 శాతం ఈవీఎంలు, ఎస్ఎల్‌యూలను ఇంజనీర్ల, ఉత్పత్తిదారుల సమక్షంలో తనిఖీకి అనుమతించవచ్చని సూచించింది. వీవీ ప్యాట్ స్లిప్‌లను లెక్కించే యంత్రాలు సమకూర్చు కునే ఆలోచన చేయాలని కూడా ఆ సందర్భంగా కోరింది. ఈ ఆదేశాల ఆంతర్యమేమిటో సుస్పష్టం. ఎన్నికలు న్యాయబద్ధంగా జరగడమే కాదు... అలా జరిగినట్టు కనబడాలంటే అంతా పారదర్శకంగా ఉండాలన్నది ధర్మాసనం ఉద్దేశం.సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల అనంతరం ఈవీఎంలూ, వీవీప్యాట్‌లూ, ఎస్ఎల్‌యూల పరిశీలన విషయంలో ఈసీ కొన్ని నియమ నిబంధనలు విడుదల చేసింది. న్యాయస్థానం ఆదేశాలకూ, ఆ నియమ నిబంధనలకూ ఎక్కడా పొంతన లేదు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోనూ 5 శాతం ఈవీఎంలు తనిఖీ చేయాలని ధర్మాసనం ఇచ్చిన ఆదేశానికి ఈసీ వేరే రకమైన భాష్యం చెప్పింది. వినియోగించిన ఈవీఎంలలో ఏ పార్టీకి ఎన్ని వోట్లు లభించాయో చూసి, వీవీ ప్యాట్ స్లిప్‌లు దానికి అనుగుణమైన సంఖ్యలో ఉన్నాయా లేదా అన్నది తేలిస్తే వేరే రకంగా ఉండేది.కానీ ఈసీ చేసిందల్లా ఇతరత్రా గుర్తులతో మళ్లీ నమూనా పోలింగ్ నిర్వహించి ఈవీఎంల డేటాకూ, వీవీప్యాట్ స్లిప్‌ల సంఖ్యకూ మధ్య తేడా లేదని నిరూపిస్తే చాలని భావించింది. అంతేకాదు... ఆ నమూనా పోలింగ్ కోసం ఈవీఎంలలోని డేటాను ఖాళీ చేసింది! ఈవీఎంలు సరిచూడాలని అభ్య ర్థులు కోరటం అంటే తమ సమక్షంలో ఈవీఎంలలో ఉన్న సాఫ్ట్‌వేర్‌నూ, హార్డ్‌వేర్‌నూ ఇంజనీర్లు పరిశీలించాలని... వీవీ ప్యాట్ స్లిప్‌ల సంఖ్య ఈవీఎంల డేటాతో సరిపోయిందో లేదో చూడాలని అడగటం. ఈసీ అనుసరించిన ప్రక్రియకూ, అభ్యర్థులు కోరుకునేదానికీ పొంతన ఎక్కడైనా ఉందా? ఈ మాత్రానికే అభ్యర్థులనుంచి ఈవీఎంకు రూ. 40,000 చొప్పున వసూలు చేయటం సిగ్గనిపించ లేదా? చిత్రమేమంటే... ఒక్కో ఈవీఎం తయారీకి ఖర్చయ్యేది కేవలం రూ. 30,000! గత లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, ఒడిశాల నుంచి 11 మంది అభ్యర్థులు ఈవీఎంలూ, వీవీప్యాట్ స్లిప్‌ల పరిశీలన కావాలన్నారని, అంతా పూర్తయ్యాక ఎక్కడా తేడా కనబడలేదని ఈసీ తేల్చింది.దేశవ్యాప్తంగా చూస్తే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఇటువంటి అభ్యర్థనలే 83 వరకూ రాగా, అంతా సవ్యంగానే ఉన్నదని నిర్ధారణ అయిందని వివరించింది. ఆంధ్రప్రదేశ్‌లో 45 రోజులలోపు ఈవీఎంల డేటా తొలగించరాదన్న నిబంధనను సైతం ఈసీ ఉల్లంఘించింది. ఒకపక్క ఈవీఎంల పనితీరుపై ఆరోపణలు వెల్లువెత్తుతుండగా ఇలా చేయటం అనుమానాలను మరింత పెంచుతుందన్న ఇంగితజ్ఞానం దానికి లేకపోయింది.మేమిచ్చిన ఆదేశాలేమిటో, మీరు అనుసరించిన ప్రక్రియేమిటో వివరిస్తూ వచ్చే నెల 3లోగా అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఈసీని ఆదేశించటం హర్షించదగ్గది. అసలు 45 రోజుల్లోపే డేటాను ఎందుకు తొలగించాల్సివచ్చిందో కూడా ఈసీనుంచి సంజాయిషీ కోరాలి. ఇక పోలింగ్ శాతంపై ఈసీ విడుదల చేసిన ప్రకటనలు మరింత చిత్రంగా ఉన్నాయి. ఏడు దశల్లో జరిగిన పోలింగ్‌లో 3.2 శాతం నుంచి 6.32 శాతం వరకూ వోట్లు పెరిగినట్టు ఈసీ తేల్చింది.ఈ పెరిగిన వోట్ల శాతం ఆంధ్రప్రదేశ్‌లో 12.54 శాతం, ఒడిశాలో 12.48 శాతం ఉంది. పోలింగ్ ముగిసిన రాత్రి ఏపీలో 68 శాతం వోట్లు పోలయ్యాయని ప్రకటించగా, తుది ప్రకటనలో అది కాస్తా 81 శాతానికి ఎగబాకింది. ఈవీఎంల చార్జింగ్ పెరగటం మరో కథ! ఈ మార్పుల వెనకున్న మంత్రమేమిటో చెప్తే అందరూ విని తరిస్తారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ ఎంతో నిష్ఠగా నిర్వహించాల్సిన క్రతువు.ఒక రాజ్యాంగ సంస్థ అయివుండి, నిష్పక్షపాతంగా, నిక్కచ్చిగా వ్యవహరించాల్సిన ఈసీ అందుకు భిన్నమైన పోకడలను ప్రదర్శించటం దానికి ఎంతమాత్రమూ గౌరవప్రదం కాదు. ఈసీ తీరు గమనించాక చాలామంది మళ్లీ బ్యాలెట్ పత్రాలకు మళ్లాలని డిమాండ్ చేస్తున్నారు. ఈసీ బాణీ మారకపోతే చివరకు బ్యాలెట్ పత్రం విధానం కోసం జనం ఎలుగెత్తే రోజులు రావటం ఖాయం.

# అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్ల పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. 'రాష్ట్రంలో మార్పు రాలేదు... మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన మాత్రం అలానే ఉందని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్టంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాబోయే రోజెల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడెరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాం లోనే జరిగిందని తెలిపారు. రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నది మోడీ ప్రభుత్వమని స్పష్టం చేశారు. ల్గ÷తులకు గిట్టుబాటు ధర కల్పించింది మోడీ అని అన్నారు. 2014లో మోడీ ప్రధాని కాక ముందు 3 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేస్తే ఇప్పుడు 26 వేల కోట్లతో తెలంగాణ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. 'కేంద్రం ఏం చేసింది అంటూ మాట్లాడుతున్నారు. కేసీఆర్, రేవంత్ కలిసి వస్తే రండి. పదేళ్ళలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చూపిస్తాం. గ్రామ పంచాయితీలకు రాష్టం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హరీష్ రావు, కేటీఆర్ కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా' అంటూ సవాల్ విసిరారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి ప్రధాని మోడీ వస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని మండిపడ్డారు. రాబోవు అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా మాత్రమే వస్తుందన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమన్నారు. తెలంగాణలో అధికారంలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే అంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మీడియాకి వివరించారు. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే కాంగ్రెస్ అరాచకాలను మండలిలో ప్రస్తావించి ఎండగడతాం అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పాటు పడతారని అన్నారు. మీడియా సమావేశంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారు, ఓఒఅ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్కా కొమురయ్య, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, రాజేశ్వర్ రావు దేశ్ పాండే, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. కాగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన కీలక ఘట్టం నిన్నటితో ముగిసింది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పక్రియలో నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసింది. ఈ నెల 27న పోలింగ్ జరుగనున్నది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు. ఇక ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్, బీజేపీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

# ప్రజల రవాణాపర సమస్యలకు పరిష్కారం చూపాలి

మొదటిపేజీ తరువాయి

ఇప్పటి వరకు 24 మందికి సభ్యులుగా అధికారిక నియామక పత్రాలు వచ్చాయని, మిగిలిన వారికి కూడా త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వస్తాయని తెలిపారు. జిల్లాల్లో స్థానిక నాయకత్వం సలహా సూచనల మేరకు నేరుగా మీ వద్దకే నియామక పత్రాలు వచ్చాయని సభ్యులతో మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్తగా నియామకమైన ఆర్టిఏ సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని అభివృద్ధిని ప్రజల సౌకర్యార్థం రవాణా సేవల్లో వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రవాణా శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలు ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమాలు తదితర అంశాలను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ వివరించారు. రవాణా శాఖ విధులు మోటారు వాహనాల చట్టం రిజిస్ట్రేషన్ ,పన్ను వసూలు , లైసెన్స్ ,ఫిట్నెస్ , తనిఖీలు ,రోడ్ సేఫ్టీ ,పొల్యూషన్ కంట్రోల్ , మీ సేవా యాప్ ,ఆర్టీఏ ఎం వాలెట్ , నవంబర్ 16 నుండి అమలు చేస్తున్న ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ ,వెహికిల్ స్క్రాప్ పాలసీ గా మార్పు ,ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్స్ , వాహనాల ట్రాకింగ్ పరికరాలు , ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ , తెలంగాణ ఏర్పడిన తరువాత మొదటిసారి రవాణా శాఖకు లోగో ఏర్పాటు ,రోడ్డు భద్రత రవాణా శాఖ మొదటి ప్రాధాన్యత తదితర అంశాలను ఖిం నాన్ అఫిసియో సభ్యులకు వివరించారు. గతంలో రోడ్ సేఫ్టీ వీక్ ఉండేదని దానిని నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలులో భాగంగా నెల రోజుల పాటు ప్రతి జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారి యూనిసెఫ్ సహకారంతో నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో గవర్నర్ చేతుల మీదుగా చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ప్రారంభించారు. రోడ్డు సేఫ్టీ మీద మీ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

÷ుల్లాలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ,రవాణా శాఖ అధికారి సభ్య కార్యదర్శి గా ఖిం మెంబెర్స్ సభ్యులుగా ఉంటారని తెలిపారు. కొత్తగా ఎన్నికైన సబ్యులు నిత్యం ప్రజలతో మమేకమవుతూ రోడ్డు భద్రత లో భాగంగా ప్రయాణికుల ప్రయోజనం చేకూర్చడానికి ప్రమాదాలు తగ్గించడానికి రోడ్డు భద్రత చొరవలు ప్రజా రవాణా సేవలను మెరుగుపరచడం కోసం పని చేయాలి. పర్యావరణ అనుకూల రవాణా ప్రోత్సహించడం సుస్థిర రవాణా పద్ధతులు పర్యావరణ సమస్యల పై తమ అభిప్రాయాలు తెలియజేస్తారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజకీయాల్లో ఏదైనా బాధ్యత వచ్చినప్పుడు ప్రజలు జ్ఞాపకం ఉంచుకునేలా పని చేయాలని సూచించారు. రవాణా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పార్క్ లు ఏర్పాటు చేయాలని సూచించారు.63 రవాణా శాఖ కార్యాలయాల్లో 31 కార్యాలయాలకు భవనాలు కట్టాల్సి ఉందని ,8 ప్రాంతాల్లో రవాణా శాఖ కార్యాలయాలకు స్థలాలు ఉన్నాయని ఇతర కార్యాలయాల్లో స్థలాల కోసం జిల్లా కలెక్టర్ ,స్థానిక శాసన సభ్యులతో సమన్వయం చేసుకుంటూ ల్యాండ్ కేటాయించేలా చొరవ తీసుకోవాలని సూచించారు. సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని పెంచేలా పని చేయాలన్నారు. వారానికి రెండు స్కూల్ లలో ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కల్పించాలని సూచించారు. రవాణా శాఖ అధికారులతో సత్సంబంధాలు కొనసాగించాలన్నారు.రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మొదట హాస్పిటల్ కి తీసుకెళ్లిన వారికి ఇచ్చే 5 వేల పారితోషికం వారికి అందేవిధంగా చొరవ తీసుకోవాలి. మీరు మంచి పేరు తెచ్చుకోవాలి సంస్థ కు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ , జెటిసి లు శివ లింగయ్య , చంద్రశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

# ఓడిపోతానని ఆరు నెలల ముందే తెలుసు - ఎర్రబెల్లి

మొదటిపేజీ తరువాయి

ఓటమి భయంతోనే స్థానిక ఎన్నికలను వాయిదా వేస్తున్నారన్నారు. కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదన్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం వెలికట్టలో గురువారం కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఎర్రబెల్లి మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పుడు ఎన్నికలొస్తే భారాసకు 100 సీట్లు ఖాయమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రహస్యంగా సమావేశమయ్యారని, ఆయనకు 6 నెలలుగా రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ పనితీరుపై వాకబు చేయడానికి ఇటీవల వరంగల్‌కు రావడానికి రాహుల్ యత్నించారని, తన నిజస్వరూపం బయటపడుతుందని ముఖ్యమంత్రి దిల్లీ పెద్దలతో మాట్లాడి ఆయన పర్యటనను రద్దు చేయించారన్నారు. రాష్ట్రంలో సీఎం సోదరులు, ఎమ్మెల్యేలు, మంత్రులు అవినీతికి పాల్పడుతున్నారని ఎర్రబెల్లి ఆరోపించారు.

# కాంగ్రెస్ బలం..బలగం అంతా యూత్ కాంగ్రెస్సే

మొదటిపేజీ తరువాయి

స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకు పదవి ఇస్తామన్నారు. డబ్బులతోనే గెలిచే అవకాశం ఉంటే.. కేసీఆర్ 100 సీట్లు గెలిచే వారని.. సొమ్ముతోనే ఎన్నికల్లో గెలుస్తామనే భ్రమ వీడండని సూచించారు. ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాడండని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలిచే విధంగా ప్రతీ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పోరాడిన అందరికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇస్తామన్నారు. '37 కార్పొరేషన్లకు ఛైర్మన్లు, అనుబంధ విభాగాలకు అధ్యక్షులను నియమించాం. ప్రతి పేదవాడు ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5లక్షలు ఇస్తున్నాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్‌పై ఉంది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత ఎక్కువగా పాల్గొనాలి. పార్టీలో కష్టపడితే తప్పకుండా ఫలితం ఉంటుంది. పైసలు ఉంటే ఎన్నికల్లో గెలవరు.. ప్రజాబలం ఉంటేనే గెలుస్తారు. పార్టీ కోసం కష్టపడకుండా కేవలం నాయకుల చుట్టూ తిరిగితే మాత్రం పదవులు ఉండవు. కేవలం డబ్బులతోనే రాజకీయాల్లో విజయం సాధిస్తామని అనుకోవద్దు. గల్లీ నుంచి పోరాడితేనే దిల్లీ వరకు ఎదిగే అవకాశం వస్తుంది' అని సీఎం అన్నారు.

# తెలంగాణ ఆర్టీసీకి ప్రకటనల పేరుతో రూ.21.72 కోట్ల మోసం

మొదటిపేజీ తరువాయి

ప్రకటనల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆర్టీసీకి ఇవ్వకుండా M/s GRIPL, M/s Poster Town India Pvt Ltd, M/s Go Transit Media Pvt Ltd, M/s Lime Lite Advertising Pvt Ltd వంటి అనుబంధ కంపెనీల ద్వారా వ్యాపారం నిర్వహించారని ఈడీ అధికారులు గుర్తించారు.

కస్టమర్ల నుంచి వచ్చిన కోట్లాది రూపాయలు తమ సొంత ఖాతాల్లోకి మళ్లించారని ఈడీ దర్యాప్తులో తేలింది. తెలంగాణ ఆర్టీసీకి చెల్లించాల్సిన రూ.21.72 కోట్ల బకాయిని చెల్లించకుండా ఆ డబ్బును.. వివిధ పెట్టుబడులకు ఉపయోగించారని ఈడీ అధికారులు దర్యాప్తు తేల్చారు. ఈకేసు దర్యాప్తు కొనసాగుతోందని ఈడీ తెలిపింది.

# రైతులకు కేంద్రం శుభవార్త

**- 19వ విడత కిసాన్ నిధుల విడుదల**
**- 24వ తేదీన రైతుల ఖాతాల్లోకి జమ**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14**

రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 19వ విడత పీఎం కిసాన్ నిధుల విడుదల తేదీని ఖరారు చేసింది. ఫిబ్రవరి 24వ తేదీన రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు జమ చేస్తామని వెల్లడించింది. ఫిబ్రవరి 24వ తేదీన ప్రధాని మోడీ బీహార్‌లోని భాగల్పూర్‌లో పర్యటిస్తారని.. ఈ సందర్భంగా ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతిలో పీఎం కిసాన్ నిధులు విడుదల చేస్తారని కేంద్ర ప్రభుత్వ తెలిపింది. అలాగే.. బీహార్‌లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోడీ ప్రారంభిస్తారని చెప్పారు.

## బాన్సువాడ లో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలి...

# పట్టణ అధ్యక్షులు తుప్తి ప్రసాద్

- అక్రమార్కులకు అండగా నిలుస్తున్న ప్రజా ప్రతినిధులు,అధికారులు



**కబురు న్యూస్ బాన్సువాడ ఫిబ్రవరి 14**
బాన్సువాడ పట్టణంలో అక్రమ ఇండ్లు, ప్రభుత్వం నుండి లబ్ధి పొందిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను యదేచ్ఛగా దొడ్డి దారిన రిజిస్ట్రేషన్లు చేస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని పట్టణ అధ్యక్షుడు తుప్తి ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వం చేత ఇళ్ల స్థలాలను డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధి పొందినవారు యదేచ్ఛగా సంబంధిత శాఖ అధికారులను మచ్చిక చేసుకొని రిజిస్ట్రేషన్లు చేసుకొని విక్రయిస్తున్న సంబంధిత అధికారులు మాత్రం అక్రమార్కులకు పెద్దపీట వేస్తుండడం పట్ల పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయాల్సిన అధికారులు రాజకీయ నాయకులు వారు చెప్పిన వారికే సంక్షేమ పథకాలు అందించడం పట్ల ప్రభుత్వ ధనాన్ని వృధా చేయడమే కాకుండా, అక్రమార్కులకు అండగా నిలవడం పట్ల అధికారుల వైఖరిని ప్రజలు చిదరించుకుంటున్నారన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కాపు కాస్తు సంక్షేమ పథకాలను కొల్లగొడుతున్న వారికి స్థానిక ప్రజా ప్రతినిధి అండగా నిలవడం వల్ల దొంగలకు సద్దుల ముఠా అందిస్తున్నట్లుగా ఉందన్నారు. సక్రమంగా విధులు నిర్వహించాల్సిన అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడి, లేదా వారిచే ఆమ్యామ్యాలకు అలవాటు పడి అధికారాన్ని దుర్వినియోగం చేస్తే వాటి పరిణామాలను అధికారులు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు.

### అధికారులు ప్రజలకు మేలు చేసేలా చర్యలు ఉండాలి...

బాన్సువాడ డివిజన్ కు సబ్ కలెక్టర్ రావడంతో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఎంతో సులువైందని ప్రజలు ఆశించినప్పటికీ, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించడంలో సబ్ కలెక్టర్ తీరు పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు జిల్లా కలెక్టర్ కు పిర్యాదులు చేయడంతో సమస్యలను త్వరితగతంగా పరిష్కరించాలని సబ్ కలెక్టర్ కు ఆదేశించినప్పటికీ ఎటువంటి చలనం లేకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత శాఖ అధికారులు బాన్సువాడలో జరుగుతున్న భూ కబ్జాలు, అక్రమ ఇండ్ల నిర్మాణాలు, బినామీ పేర్లతో ఇళ్లను లబ్ధి పొందిన వారిపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ ధనాన్ని కాపాడాల్సిన అవసరం అధికారులపై ఎంతో ఉందన్నారు.

## లింగమయ్య గుట్ట ఆలయాన్ని సందర్శించిన ప్రధాన అర్చకులు





**కబురు న్యూస్ బాన్సువాడ ఫిబ్రవరి 14**
కోటగిరి మండలంలోని అడ్కస్ లింగమయ్య గుట్ట ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించడానికి బోధన్ ఏక చక్రేశ్వర శివాలయం ప్రధాన అర్చకులు గణేష్ శుక్రవారం పరిశీలించారు. ఆలయా అభివృద్ధి పనులను జరిపిస్తున్న ధర్మకర్త ముమ్మలనేని రాజశేఖర్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అర్చకుడు గణేష్ ను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హనుమంత్, తదితరులు పాల్గొన్నారు

## బీసీ కుల గణన పవర్ ప్రజెంటేషన్ లో పాల్గొన్న కార్పొరేషన్ చైర్మన్ కాసుల



**కబురు న్యూస్ బాన్సువాడ ఫిబ్రవరి 14**

హైదరాబాదులోని గాంధీభవన్లో రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బీసీ కులగణన పవర్ ప్రజెంటేషన్ కార్యక్రమానికి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కుల గణనకు కట్టుబడి ఉందని, బీసీలను గుర్తించి అన్ని రంగాల్లో వారిని ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# నేరగాళ్ల హింసలు సహించం

- బార్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ హెచ్చరిక...
- న్యాయమూర్తిపై దాడికి నిరసనగా విధులు బహిష్కరించిన న్యాయవాదులు...







**కబురు న్యూస్,నిజామాబాద్ లీగల్,ఫిబ్రవరి 14 :**
నేరాలలో నేర నిరూపణ అయిన దోషులు న్యాయమూర్తుల పట్ల హింస ప్రవృత్తితో ప్రవర్తించడాన్ని సహించబోమని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లాకోర్టులో అదనపు జిల్లా న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తున్న హరిషపై ఒక కేసులో నేర నిర్ధారణ అయిన దోషి ఒక వస్తువుతో దాడికి పాల్పడడం ఆందోళనకరమని ఆయన అన్నారు.సదరు నేర ఘటనను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ పిలుపు మేరకు జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్ లో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు.భవిష్యత్ లో ఇలాంటి నేరపూరిత ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.మహిళ న్యాయమూర్తి పై దాడి న్యాయవ్యవస్థ పై దాడిగా ఆయన అభివర్ణించారు.న్యాయమూర్తులకు అండగా న్యాయవాద సమాజం ఉంటుందని అన్నారు.న్యాయమూర్తులు,న్యాయవాదులు తమ పరిధిలో న్యాయం సమపాళ్ళలో అందే విదంగా శ్రమిస్తారని పేర్కొన్నారు.న్యాయస్థానాలలో నేర న్యాయ విచారణకు హాజరయ్యే నేర చరితగల ముద్దాయిల పట్ల కోర్టు భద్రత సిబ్బంది తగు జాగ్రతలతో వ్యవహరించాలని జగన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, నేరమయ ముద్దాయిల పట్ల ముందస్తుగా సమాచారం తీసుకుని కోర్టులోకి భద్రత సిబ్బంది అనుమతించాలని తెలిపారు.సీనియర్ న్యాయవాదులు ఎర్రం గణపతి, తుల గంగాధర్,గంగ ప్రసాద్,ఆశ నారాయణ, మద్దెపల్లి శంకర్ లు మాట్లాడుతు న్యాయమూర్తులు తమ విధినిర్వహణలో చట్ట ప్రకారమే వ్యవహరిస్తారని తెలిపారు.సమావేశంలో పాల్గొన్న న్యాయవాదుల ఏకాభిప్రాయం మేరకు శుక్రవారం కోర్టుల విధులకు హాజరుకాకుండా నిరసన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో బార్ ఉపాధ్యక్షుడు పెండెమ్ రాజు,కార్యదర్శి సురేష్ దొన్పల్, న్యాయవాదులు దీపక్ మానిక్ రాజు,బాగిర్తి సాయిరెడ్డి,సదానంద్ గౌడ్,రత్నాకర్ రెడ్డి,విగ్నేష్,తదితరులు పాల్గొన్నారు.

### ఇంచార్జ్ జిల్లాజడ్జికి వినతిపత్రం

జిల్లాకోర్టు ప్రాంగణంలోని రెండవ అంతస్తులోని ఒక కోర్టు గది వద్ద అపరిచిత వ్యక్తుల చర్యలు అపాయకరంగా ఉన్నాయని,న్యాయమూర్తిని లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న నిమ్మకాయలు,పసుపు,కుంకుమ చల్లే చర్యలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని బార్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ ఇంచార్జి జిల్లాజడ్జి కనకదుర్గకు వినతి పత్రం అందజేశారు.

## ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ టీంకు క్యాష్ రివార్డ్

**కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,ఫిబ్రవరి 14 :**
ఒడిశా నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్న రూ.20లక్షల విలువైన గంజాయిని పట్టుకున్న నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ టీంను ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి అభినందించి క్యాష్ రివార్డును అందజేశారు.శుక్రవారం హైదరాబాద్ లోని డైరెక్ట రేట్ కార్యాలయంలో నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సీఐ స్వప్నతోపాటు టీముకు రూ.30వేల క్యాష్ రివార్డును కమలహాసన్ రెడ్డి అందజేశారు.అందులో రూ.10వేల క్యాష్ రివార్డును సీఐ స్వప్నకు,రూ.20వేల క్యాష్ రివార్డును ఎన్ ఫోర్స్ మెంట్ టీముకు అందజేశారు.ఈనెల 11న బాన్సువాడ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నిజాంసాగర్ వద్ద 91 కిలోల గంజాయిని పట్టుకున్నందుకు నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ టీముకు క్యాష్ రివార్డుతోపాటు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ ఖురేషీ,నిజామాబాద్ డీసీ సోమిరెడ్డి,ఎన్ ఫోర్స్ మెంట్ టీం పాల్గొన్నారు.





## గుండెపోటుతో రైలులో మహిళ మృతి

**కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,ఫిబ్రవరి 14 :**
కుంభ మేళా నుంచి తిరిగి ఇంటికి వెళ్తున్న మహిళ గుండె పోటుతో రైలులో మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి.హైదరాబాద్ ఎక్స్ ప్రెస్ లో గుర్తు తెలియని మహిళ గుండె పోటుతో మృతి చెందిందని నిజామాబాద్ స్టేషన్ మాస్టర్ హరికృష్ణ గురువారం రాత్రి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు.ఎస్సై సాయిరెడ్డి సిబ్బంతో కలిసి మహిళ మృతదేహాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు.మృతురాలి బ్యాగులో లభించిన ఆధార్ కార్డు,ఫోన్ ఆధారంగా ఆమెను కర్నాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా బస్వాకళ్యాణ్ మండలం మిర్జాపూర్ కు చెందిన అనిత(59)గా గుర్తించారు.ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తుండగా మార్గ మధ్యలో గుండెపోటుతో మృతి చెందినట్లు నిర్ధారించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర,ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.



# రెంజల్ లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

- బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ...









**కబురు న్యూస్,నిజామాబాద్,ఫిబ్రవరి 14 :**
నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలతో కూడిన శాసన మండలి ఉపాధ్యాయ,పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న వసతులను తనిఖీ చేశారు.ర్యాంప్,టాయిలెట్స్,విద్యుత్ సరఫరా,నీటి వసతి ఇత్యాది సదుపాయాలను పరిశీలించారు.ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎలాంటి అవాంతరాలు లేకుండా సాఫీగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు.ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు వేర్వేరుగా పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా,లోటుపాట్లు లేకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు - మన బడి కింద ఇటీవలే నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను పరిశీలించారు.అనంతరం కలెక్టర్ రెంజల్ బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూం లను పరిశీలించి సదుపాయాలను గమనించారు. బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యత, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. కాగా, పాఠశాలలో 418 మంది విద్యార్థినులు కొనసాగుతున్నారని, పాఠశాలకు కొత్త బియ్యం నిల్వలు కేటాయించినందున వండిన సమయంలో అన్నం కొంత మెత్తగా అవుతోందని పాఠశాల ప్రిన్సిపాల్ అర్షియా నజమ్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు.దీంతో స్పందించిన కలెక్టర్ సివిల్ సప్లైస్ డీ.ఎం కు ఫోన్ చేసి పాఠశాలలు,వసతి గృహాలు,రెసిడెన్షియల్ స్కూళ్లకు ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా పాత బియ్యం నిల్వలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.తాజా కూరగాయలు వినియోగించాలని,ఈగలు,దోమల బెడద లేకుండా పాఠశాల సముదాయాన్ని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మెనూ పట్టికను పరిశీలించి,విద్యార్థినులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు.కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రావణ్ కుమార్,స్థానిక అధికారులు ఉన్నారు.

# బోర్లం గురుకుల పాఠశాల బాలిక కిడ్నాప్ యత్నం..

### యువకుడిని చితకబాది స్థానికులను కాపాడిన పోలీసులు



**కబురు న్యూస్ బాన్సువాడ ఫిబ్రవరి 14**
బాన్సువాడ మండలంలోని బోర్లాం క్యాంపులో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థినినీ శుక్రవారం బీర్కుర్ మండల కేంద్రానికి చెందిన సంజీవ్ అనే యువకుడు మీ తండ్రి అనారోగ్యానికి గురయ్యాడని బాలికను తీసుకొని కామారెడ్డి వైపు వెళుతుండగా మొండి సడక్ వద్ద ఆగి ఫోన్ చేస్తుండగా బాలిక ఏడుస్తుండడంతో స్థానికులు బాలికను కిడ్నాప్ చేసి తీసుకువెళ్తున్నారని గమనించి స్థానికులు యువకునికి దేహశుద్ధి చేసి పోలీసులకు సమాచారం అందించారు. గురుకుల పాఠశాల నిర్వాహకులు పాఠశాల నుండి విద్యార్థిని ఎలాంటి అనుమతులు లేకుండా తీసుకెళ్లడం నిర్వాహకుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు.సంఘటనస్థలికి చేరుకున్న పోలీసులు బాలికను కాపాడి, యువకుని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు పట్టణ సీఐ అశోక్ తెలిపారు.

## కార్మికుల పోరాటాల ఫలితమే బడ్జెట్ విడుదల... దుబాస్ రాములు



**కబురు న్యూస్ బాన్సువాడ ఫిబ్రవరి 14**
ప్రభుత్వ ఆసుపత్రి, మాత శిశు ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు నాలుగు నెలల బకాయి వేతనాలు చెల్లించేందుకు ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేసినందుకు కృతజ్ఞతలని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు దుబాస్ రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన పోరాటాల ఫలితంగా ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయడంలో సంబంధిత శాఖ మంత్రి, వైద్యశాఖ కమిషనర్, ఆస్పత్రి సూపర్డెంట్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్ సయ్యద్ అమర్ అలీ, సరోజ ,లక్ష్మి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు తప్పనిసరి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.. ఎస్సై అశోక్



**కబురు న్యూస్ బాన్సువాడ ఫిబ్రవరి 14**
బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరి వాహనానికి సంబంధించిన ధృవపత్రాలతో పాటు, నంబర్ ప్లేట్లు సరిగా ఉంచుకోవాలని, హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు పరిరక్షణ కమిటీ కాలమాని ఆవిష్కరణ...

**కబురు న్యూస్,బోధన్ ఫిబ్రవరి 14..**



బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో చేతుల మీదుగా సమాచార హక్కు పరిరక్షణ కమిటీ (ఆర్.టి.ఐ.) కాలమాని ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.టి.ఐ. నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బుజంగ లింగం మాట్లాడుతూ ప్రజల హక్కుల సాధనకై పోరాడేందుకు ఏర్పాటు చేసిన సమాచార హక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మరిన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గిరిధర్, ఉపాధ్యక్షులు సాయి కిరణ్ యాదవ్, జిల్లా సలహాదారులు పావులూరి సాంబశివరావు, కార్యనిర్వాహక కార్యదర్శి రామకృష్ణ, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు సలీం, బోధన్ డివిజన్ అధ్యక్షులు పురం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను సత్కరించిన ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్



**కబురు న్యూస్ హైదరాబాద్ ఫిబ్రవరి 14**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఎక్సైజ్ పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎక్సైజ్ ఉద్యోగులను శుక్రవారం రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో వారిని ప్రశంస పత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వహించి ఎక్సైజ్ శాఖలో మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చేందుకు మరింత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, ఎన్ఫోర్స్మెంట్ సిఐ స్వప్న, ఎస్సై రామ్ కుమార్, కానిస్టేబులు సందీప్ బాన్సువాడ, హమీద్, అవినాష్, సందీప్ ఆర్మూర్, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా దాడిలో అమరులైన జవానులకు కొవ్వొత్తులతో నివాళి.



**కబురు న్యూస్ బాన్సువాడ ఫిబ్రవరి 14**
బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం స్వచ్ బాన్సువాడ టీం ఆధ్వర్యంలో పుల్వామా దాడిలో వీరమరణం పొందిన జవాన్లకు కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ బాన్సువాడ టీం వ్యవస్థాపక అధ్యక్షులు మోచి గణేష్, భవాని ప్రసాద్, యూనుస్,శంకర్ గౌడ్, హన్మండ్లు, రాజు, శివ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కల్దుర్కి బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు...

**కబురు న్యూస్,బోధన్ ఫిబ్రవరి 14..**
బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో బాల్య విహాన్ని అధికారులు అడ్డుకున్న ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన మైనర్ బాలికకు బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామానికి చెందిన అబ్బాయితో వివాహం జరుపుతుండగా సమాచారం అందుకున్న బాలల పరిరక్షణ విభాగం ప్రతినిధి జమ్రు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ గోపి లక్ష్మి, సిబ్బంది, రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి లు పెళ్లి మండపానికి చేరుకుని వివాహం ఆపివేశారు. అనంతరం బాలిక తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి బాలికను నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సిడబ్ల్యూసి కేంద్రానికి తరలించారు.

## డ్రంకన్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు

**కబురు న్యూస్,నిజామాబాద్ ఫిబ్రవరి 14 :**
డ్రంకన్ డ్రైవ్ కేసులో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ ఒకరికి జైలు విధించిందని ట్రాఫిక్ ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.ట్రాఫిక్ ఏసీపీ టి.నారాయణ ఆదేశాలతో శుక్రవారం 13 మందికి కౌన్సిలింగ్ నిర్వహించమన్నారు.అనంతరం వీరిని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా 12 మందికి రూ.17,000 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

## షమిమ్ అక్తర్ నివేదిక దగ్ధం చేసిన మాల మహానాడు ప్రతినిధులు...

**కబురు న్యూస్,బోధన్ ఫిబ్రవరి 14..**



బోధన్ పట్టణంలో హరిజన సుధార సమితి మాల సంఘం శక్కర్ నగర్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమిటీ చైర్మన్ షమిమ్ అక్తర్ నివేదిక ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, మాట్లాడుతూ నమ్ముకున్న మాలలను కాంగ్రెస్ పార్టీ నట్టేట ముంచిందని, కాంగ్రెస్ పార్టీని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బొంద పెడతామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంబేద్కర్ వాదులైన మాలలను కాంగ్రెస్ పార్టీకి దూరం చేసేందుకు మంద కృష్ణమాదిగ, చంద్రబాబు నాయుడులతో కుమ్మక్కై వర్గీకరణ ద్వారా మాలలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. ఈ వర్గీకరణ ద్వారా అట్టడుగున ఉన్న పేద కుటుంబాలకు న్యాయం జరగదని, ఇది సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ఉందని దీనిపై న్యాయపోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు బోధన్ డివిజన్ ఉపాధ్యక్షులు కారం స్వామి, హరిజన సుధార సమితి, మాల సంఘం, శక్కర్ నగర్ అధ్యక్షులు పెరక స్వామి, నాయకులు యాదగిరి, అశోక్, బాలకృష్ణ, మల్లేశం, కాపర్ల స్వామి, శ్రీనివాస్, లక్ష్మణ్, కేశవ్, లింగాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులుగా జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రమాణస్వీకారనికి తరలిన జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు



**కబురు న్యూస్ జమ్మికుంట ఫిబ్రవరి 14**
యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండలం పక్షాన గాంధీభవన్ ప్రమాణ స్వీకారోత్సవానికి యువకులంతా పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా భవిష్యత్తులో పార్టీ మరింత పటిష్టం చేయడం కోసం, పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడప గడపకు చేరవేసే విధంగా యువజన కాంగ్రెస్ ముందుంటుందని అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని స్థానిక మోత్కులగూడెం చౌరస్తా నుండి యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది.లిఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు రవి, అజయ్, వెంకటేష్, యువజన నాయకులు జావిద్, శివ, సతీష్, సల్మాన్, రాకేష్, అస్రఫ్, సురేష్, పవన్, రాజు, రవి, రాజేష్, ఆదర్శ్, ఆనంద్ తదితరులు ఉన్నారు.

## నూతన తాహసీల్దార్ ను సన్మానించిన రత్నాపూర్ గ్రామస్తులు



**కబురు న్యూస్ రామగిరి ఫిబ్రవరి 14.**
రామగిరి తహసీల్దార్ పి. సుమన్ ను శుక్రవారం రత్నాపూర్ గ్రామస్తులు సన్మానించారు. ఆయన ఇటీవల ముత్తారం మండలం నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు, మాజీ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, మండల బిజెపీ అధ్యక్షులు కొండు లక్ష్మణ్, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు బాద్రాపు ప్రశాంత్ మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్, బొంగురాల రవి, గెల్లుచేమంతి కృష్ణ, రైతు నాయకులు బర్ల వెంకన్న, భద్రపు కృష్ణమూర్తి, కొప్పుల రవీందర్ రావు, మండల శంకర్, దాసరి మల్లన్న, జక్కుల సది, సాగర్ల తిరుపతి, మండలి శీను, ఎరుకలి బక్కయ్య,మెడగొండ మధుకర్, ఖండే కొమురయ్య, ఖండే ఓదేలు, తోగరుశ్రీహరి స్వామి, శ్రీనివాస్, జక్కుల శివ, నార్ల వినోద్, బెజ్జల చిన్న రమేష్, కొవ్వూరి బక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్యారా నగర్ నల్లవల్లి గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న డంపు యాడు అనుమతులు రద్దు చేయించండి

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఎంపీ రఘునందన్ రావుకు మెమొరండం సమర్పిస్తున్న డా.అశోక్ కుమార్ పటేల్
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎంపీ రఘునందన్ రావు తక్షణమే స్పందన
- కేంద్ర ఎయిర్ఫోర్స్ అకాడమీ మంత్రులతో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు

**కబురు న్యూస్ దినపత్రిక సంగారెడ్డిజిల్లా ఫిబ్రవరి 14,**



సంగారెడ్డి జిల్లా గుమ్మడాల మండలం ప్యారా నగర్ నల్లవల్లి గ్రామాల పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు రైతుల శ్రేయస్సును గ్రామాల అభివృద్ధిని మరిచి పచ్చటి అడవులతో పంట పొలాలతో సస్యశ్యామలంగా ఉన్నటువంటి గ్రామాలను నాశనం చేసే విధంగా పట్టణాల నుండి కలుషిత చెత్తాచెదారని తీసుకొచ్చి పచ్చటి ప్రకృతితో ఉన్నటువంటి అడుగులను నరికించి చెత్తను డంపు చేయడం, దప్పు చేసినటువంటి చిత్తాచదారం నుండి బ్యాక్టీరియా దుమ్ము దులితో గాలిలో కలుస్తమై చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాలతో పాటు పలు జిల్లాల గ్రామాలకు వ్యాప్తి చెంది అనారోగ్యాలకు గురయ్యు ప్రమాదం ఉందని, చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాల్సినటువంటి అధికారులు ప్రభుత్వం నేడు ప్రజా శ్రేయస్సును మరిచి డంపు యాడ్ ఏర్పాటు చేయడం ప్రజలకు ప్రమాదకరమని వెంటనే అనుమతులు రద్దు చేయించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు ను కోరుతూ మెమోరండం సమర్పించడం జరిగింది, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎంపీ రఘునందన్ రావు స్పందిస్తూ సమస్య పరిష్కారం కోసం కేంద్ర ఎయిర్పోర్ట్ అకాడమీ మంత్రి తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి తక్షణమే డంపు యాడు అనుమతులు రద్దు చేయడం కోసం చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీఅభ్యర్థినరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి.

.. కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నరసింగ రావు.



**కబురు న్యూస్ ,మెట్ పల్లి, ఫిబ్రవరి 14.**
మెట్ పల్లి పట్టణంలోనివెంక టరెడ్డి గార్డెన్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి కూట్కూరి నరేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శుక్రవారం కోరుట్ల నియోజకవర్గం జువ్వాడి నరసింగ రావు అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదల పెన్నిధి కాంగ్రెస్ అభ్యర్థి పుట్కూరి నరేంద్ర రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ అని పట్టా బద్దుల సమస్యలు పరిష్కారానికి ఈయన పట్టుదలతో కృషి చేస్తారని ఆల్ ఫోర్స్ ద్వారా ఎంతోమంది పట్టభద్రులకు ఉపాధి కల్పిస్తున్నారని దాదాపు 5000 మంది వరకు ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల్లో ఉన్నారని వారికి పట్టభద్రుల సమస్యలు అవగాహన ఉన్నదని అన్నారు. తప్పకుండా మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పట్టభద్రుల తరపున గెలిపించాలని కోరారు . అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పట్టభద్రులు మొదటి పాదం ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని మీకు ఏ సహాయం కావాలన్నా మీకు అండగా ఉంటామని అన్ని విధాల ఈ సమస్యలకు ముందుండి పరిష్కరిస్తామని కృష్ణారావు తెలిపారు. తప్పకుండా కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీగా గెలిపించాలని అన్నారు. అనంతరంఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఒకసారి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వండి మీ సమస్యలు ముందుండి పరిష్కరిస్తారని మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు తనకు వేసి గెలిపించాలని మీ సమస్యల కోసం పరిష్కరిస్తారని నాపై నమ్మకం పెట్టి నాకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి గెలిచి కానుకగా ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి ,పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి ,మాజీ జెడ్పీసీలు ఆకుల లింగారెడ్డి ,జలపతి రెడ్డి, శ్రీనివాస్ , అల్లూరు మహేందర్ రెడ్డి ,బోర్గం రాజు, ఎర్రోళ్ల హనుమాన్లు, తిరుపతి, దేవేందర్, తదితరులు, నాయకులు ,పట్ట బద్రులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు తక్షణమే అమలు చేయాలని చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి...

– మేరుగు చంద్రయ్య అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు.



**కబురు న్యూస్ రామగుండం ఫిబ్రవరి, 14:**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామంలోని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయ ఆవరణలో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20 తారీకున హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరుగు బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలిరావాలని చలో హైదరాబాద్ పోస్టర్స్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత రైతు-కూలీ సంఘం(ఎ ఐ కెఎం ఎస్) రాష్ట్ర నాయకులు మేరుగు చంద్రయ్య హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల నాడు ప్రకటించిన 6 గ్యారంటీల హామీని పూర్తిగా అమలు జరపడంలో విఫలమైందని దుయ్యబట్టారు.ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, అలాగే అర్హులైన పేదలందరికీ ఇండ్లు, రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు. ఒకపక్క రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పెట్టుబడులు పెరిగిపోయి అప్పుల పాలవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కనీసం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేసే వరకు ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని, ఇందులో భాగంగానే ఈనెల 20న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరుగు సభకు ప్రజలు, ప్రజాస్వామి కవాదులు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కొల్లూరి మల్లేష్, గుండేటి మల్లేష్, డివిజన్, మండల నాయకులు పైడిపల్లి రమేష్, ఈదునూరి బాబు, పోచయ్య, జంపయ్య, స్వామి, కుమార్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకులు కోడిపుంజుల స్వప్న, పి అమృతమ్మ, ఎన్ రాజక్క తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహొత్సవనికి ఆహ్వనం అందజేసిన బి ఆర్ స్ నాయకులు

**కబురు న్యూస్ నిజాంపేట్**
శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహొత్సవానికి హాజరుకావాలని శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ కు, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి కి, నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్చార్జి కంఠరెడ్డి తిరుపతిరెడ్డికి, ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని, వెంకటాపూర్ కే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కాస దయాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి కొండాపూర్ గ్రామ శివారులో వెలసిన లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహొత్సవానికి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆదివారం రోజు లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం సోమవారం ఎడ్లబండ్ల తిరుగుడు కార్యక్రమం ఉంటాయని అన్నారు. ప్రతి సంవత్సరం మాఘమాసం



నెలలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద మూడు రోజులపాటు జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. బైండ్ల వారి ఆటపాటలతో డప్పు చప్పులతో భారీ ఎత్తున ఊరేగింపు



తీయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ సిద్ధ రాములు, కల్వకుంట పిఎసిఎస్ డైరెక్టర్ మహిపాల్, వార్డు మెంబర్ అక్కల రాజు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో నిర్మాతలు మీరే ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**కబురు న్యూస్ తెలంగాణ రాష్ట్ర బ్యూరో ఫిబ్రవరి 14**
భవిష్యత్తు నిర్మాతలు మీరే అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని రాంచంద్రాపూర్,కోటకదిర గ్రామాల్లోఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న పదవతరగతి విద్యార్థులకుఎమ్మెల్యే ఆత్మీయ కానుకగా డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను ఉచితంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల శ్రమ ఫలితంగా ఈ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్ అందుబాటులోకి వచ్చాయని ఈ మెటీరియల్స్ కేవలం మన మహబూబ్ నగర్ నియోజకవర్గంలో మాత్రమే అందుబాటులో ఉందన్నారు. ఈ మెటీరియల్స్ ను ప్రతి ఒక్క విద్యార్థి ఉపయోగించుకొని రానున్న పదవ తరగతి వార్షిక



పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఇంకా వార్షిక పరీక్షలకు సమయం కేవలం 30 రోజులు మాత్రమే ఉందని ఈ ముప్పై రోజుల సమయం చాలా విలువైనదని ఆయన చెప్పారు పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఎప్పటికప్పుడు విద్యార్థుల పైన పర్యవేక్షణ కలిగి ఉండాలని,విద్యార్థులు పదవతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా వారిపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు.ఈకార్యక్రమంలో




పాఠశాల జి హెచ్ ఎం లు ఉషా,జోయామెన్సి,ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, సియంఓ బాలుయాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ నాయకులు మన్యం కొండ నరేందర్ రెడ్డి, మల్లు అనిల్ రెడ్డి, రాజు గౌడ్, గోవింద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించిన మెట్పల్లి మాల సంఘాలు.



**కబురు న్యూస్ మెట్ పల్లి, ఫిబ్రవరి 14.**
మెట్ పల్లి మాల సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ మాలలకు వర్గీకరణ వల్ల జరిగే నష్టం వివరాల తో పార్క్ లో ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి శు క్రవారం పూలమాల వేశారు అనంతరం మెట్పల్లి ఆర్డీవో వినతి పత్రం ఇవ్వడం జరిగింది .అనంతరం వారి డిమాండ్లను తెలియజేస్తూ 2011 తర్వాత నుండి పెరిగిన మాల జనాభా లెక్కలు తీయకపోవడం, అలాగే షమీం అత్తర్ కమిషన్ రిపోర్టును బహిర్గతం చేయకుండా వర్గీకరణ చేయడం, అలాగే దళిత బంధు ఇతర ఎస్సీ కార్పొరేషన్ పథకాల వల్ల ఎవరికి ఎంత లాభం జరిగింది సుప్రీంకోర్టు డైరెక్షన్ ప్రకారంఏంపరికల్ డాటా సేకరించకుండానే వర్గీకరణ చేయడం వల్ల అన్యాయం జరిగిందని అన్నారు .తెలంగాణ ఏర్పడిన తర్వాత కెసిఆర్ సమగ్ర సర్వే బహిర్గతం చేయలేదని ,ఎస్సీ జనాభా కుల గణన చేయాలని డిమాండ్ చేస్తూ, అలాగే ఎస్సీలకు పంజాబ్ తరహా 22 శాతం రిజర్వేషన్ పెంచాలని ఎస్సీ మాల కార్పొరేషన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాలలకు అధిక నష్టం జరుగుతుంది కావున ప్రభుత్వం ఆలోచించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో దాసరి బాబు ,పొట్ట రాజేశ్వర్, గోరు మంతుల మారుతి, రాస మల్ల సురేష్, కారం రాజయ్య ,సాగర్, బాల్క రాజేందర్, బురం శ్రీధర్, బక్కూరి మధు, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

# పుట్నూర్ యునాని ఆరోగ్య కేంద్రాన్ని పున ప్రారంభించాల....

– ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారికి వినతి పత్రం సమర్పించిన– వేల్పుల రాజ్ కుమార్.



**కబురు న్యూస్ రామగుండం ఫిబ్రవరి, 14:**
పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల పు ట్నూరు గ్రామపరిధిలో ఉన్న పుట్నూర్ ఆరోగ్య కేంద్రం లో ఇదివరకు ఉన్నటువంటి యునాని కేంద్రం గత కొద్దిరోజుల క్రితం నుండి యునాని మందులు ఇవ్వడం లేదు అట్టి కేంద్రాన్ని జిల్లా ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అట్టి కేంద్రాన్ని మరల పున ప్రారంభించి కొత్తపల్లి, ఈశాల తక్కల్లాపల్లి, రామారావు పల్లి, పుట్నూర్, గుడిపల్లి, జయ్యారం, కుక్కల గూడూరు , వెంనూర్ గ్రామాల ప్రజలకు వైద్య సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో వేల్పుల రాజ్ కుమార్, తుడూరి రాంబాబు, దుర్గం కుమార్, మునిగాళ్ల ప్రసాద్, బండారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ శాఖ లంచ్ అవర్ ధర్నా

**కబురు న్యూస్ మల్లాపూర్ ఫిబ్రవరి 14**



ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మరియుడిపార్ట్మెంట్ రక్షించడానికి దేశానికి మెరుగైన సేవలను అందించడానికి అవసరమైతే ఆందోళన అవర్ ను తెలియజేయడానికి అన్ని పోస్టల్ కార్యాలయాల ముందు లంచ్ అవర్ డిమానిటైజేషన్ గేటు మీటింగ్ ముత్యంపేట సబ్ పోస్ట్ ఆఫీస్ ముందు నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ తో పాటు బ్రాంచీ పోస్ట్మాస్టర్లు పాల్గొన్నారు

# పోస్టల్ శాఖ వారి అకౌంట్ మేళ



**కబురు న్యూస్ మల్లాపూర్ ఫిబ్రవరి 14**
సబ్ పోస్ట్ ఆఫీస్ ముత్యంపేట వారి ఆధ్వర్యంలో ఈరోజు అకౌంట్ మేళా నిర్వహించడం జరిగినది ఇందులో భాగంగా వివిధ రకాలైన స్కీమ్స్ అలాగే సుకన్య సమృద్ధి అకౌంట్స్ పిపీఎఫ్ అకౌంట్స్ సేవింగ్ అకౌంట్ రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ గురించి ప్రజలకు సబ్ పోస్ట్ మాస్టర్ వై శ్రీనివాస్ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు అలాగే పోస్టల్ అధికారి మెయిల్ ఓవర్సీస్ శ్రీకాంత్ పాల్గొన్నారు అలాగే పోస్ట్ మాస్టర్లు డి రాజేశం రామకృష్ణ చంద్రమౌళి ప్రశాంత్ భూమయ్య గౌతమ్ సురేష్ రఘు శ్రీనివాస్ రమణ హరి ప్రసాద్ పాల్గొన్నారు

# కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

- ఎనిమిది మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు
- వచ్చే రాష్ట్ర బడ్జెట్లో బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి
- రైతులందరికీ రైతు రుణమాఫీ రైతు భరోసా ఇవ్వాలి
- అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్



**కబురు న్యూస్, దినపత్రికఉమ్మడి మెదక్ జిల్లా ఫిబ్రవరి 14,**

కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని, ఎనిమిది మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ అన్నారు ఈరోజు కల్హేర్ మండలానికి వచ్చిన సందర్భంగా సమావేశంలో అయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ 50 లక్షల 63 వేల కోట్ల తో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపడితే ఏ ఒక్క విభజన హామీలు అమలకు నోచుకోలేదని అన్నారు రాష్ట్రం నుండి 8 మంది బీజేపీ ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమైయారు ఆని అన్నారు. రాష్ట్రానికి న్యాయం జరిగేలా బడ్జెట్లో సవరణలు చేయాలని డిమాండ్ చేశారు.వచ్చే రాష్ట్ర బడ్జెట్లో నారాయణఖేడ్ అందోల్ జహీరాబాద్ సంగారెడ్డి ప్రజలకు ఉపయోగపడే బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని అన్నారు రైతు రుణమాఫీ కానీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని అన్నారు రైతు భరోసా వెంటనే అర్హులైన రైతులందరికీ డబ్బులు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆరు గ్యారంటీల అమలు నత్తనడక్క నడుస్తుందని వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయాలని అన్నారు రైతుల భూ సమస్యలను భూమాత చట్టంతో వెంటనే పరిష్కారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు పెన్షన్లు అరులైన వారందరికీ ఇవ్వాలని అన్నారు లేనిపక్షంలో ప్రజల సమీకరించి పోరాడతామని ప్రభుత్వం హెచ్చరించారు.. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు దత్తు బాబురావు శ్రీనివాస్ భూమయ్య మల్లేష్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# మనిషిగా నీ కీర్తి కలకాలం నిలవాలంటే?

**కబురు న్యూస్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 14**

జీవితం అనేది మార్పుల ధార. మనిషి పుట్టిన దగ్గర నుంచి చివరి వరకు ఎన్నో మార్పులు, ఎదుగుదల, ఒడిదుడుకులు అనుభవిస్తూనే ఉంటాడు. మన ఇష్టాలు, అభిరుచులు, లక్ష్యాలు కాలానుగుణంగా మారొచ్చు. కానీ, కొన్ని విలువలు, సత్యాలు, నమ్మకాలు ఎప్పుడూ మారకూడదు. అవే మన నిజమైన వ్యక్తిత్వాన్ని నిర్ణయిస్తాయి.“ప్రేమ %-% మారని అనుబంధం”కాలం గడుస్తుంది, పరిస్థితులు మారుతాయి, మనుషులు కొత్త ఆలోచనలతో ముందుకు సాగుతారు. కానీ నిజమైన ప్రేమ మారకూడదు. ప్రేమ అనేది కేవలం వ్యక్తుల మధ్య అనుబంధం మాత్రమే కాదుబీ అది ఒక నిబద్ధత, ఒక బాధ్యత, ఒక ఆత్మీయత. నిజమైన ప్రేమ ఎప్పుడూ స్వార్థరహితంగా ఉంటుంది. అటువంటి ప్రేమ మాత్రమే తరతరాలుగా గుర్తుండిపోతుంది.నమ్మకం – జీవితానికి పునాది”కష్టసుఖాల మధ్య మనకు అత్యంత అవసరమైనది నమ్మకం. మన సమీప వ్యక్తులపై



నమ్మకం, ఆధ్యాత్మికంగా విశ్వాసం – ఇవన్నీ మన బలాన్ని పెంచే మూలాధారాలు. జీవితంలో ఎన్నిసార్లు కష్టాలొచ్చినా, ఎదురుదెబ్బలు తగిలినా, ఆత్మస్థైర్యాన్ని కోల్పోకూడదు. నమ్మకాన్ని నిలబెట్టుకున్నప్పుడు ఎదుగుదల కూడా సహజంగా వస్తుంది.ఇచ్చిన మాట. నీ నిజాయితీకి అద్దం”ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం వ్యక్తిత్వానికి అద్దం పడినట్లుగా ఉంటుంది. మనం చెప్పిన మాటలు ప్రాముఖ్యత లేనివి కావు. అవి మన నమ్మకాన్ని, బాధ్యతను ప్రతిబింబిస్తాయి. హామీలు ఇచ్చి, వాటిని నిలబెట్టుకోలేకపోతే, మన విశ్వసనీయత తగ్గిపోతుంది. ఒకసారి నమ్మకాన్ని కోల్పోతే, దాన్ని తిరిగి పొందడం చాలా కష్టం. అందుకే, ఇచ్చిన మాటను ఎంత కష్టమైనా నిలబెట్టుకోవాలి.అప్పుడు నీ కీర్తి తరతరాలూ నిలిచిపోతుంది నిజాయితీగా జీవించేవాళ్లను సమాజం ఎప్పుడూ గుర్తుంచుకుంటుంది. మహాత్మా గాంధీ, అబ్దుల్ కలాం, స్వామి వివేకానంద లాంటి మహనీయులు ఎందుకు తరతరాలుగా మన మదిలో నిలిచిపోతున్నారు? ఎందుకంటే, వారు ప్రేమలో నిబద్ధత చూపించారు, నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు.ఈ విలువలను పాటిస్తేనే మన జీవితం అర్థవంతంగా మారుతుంది. మన కీర్తి తరతరాలకు నిలిచిపోతుంది. కేవలం గొప్ప ఘనతలు అందుకోవడం కాదు, నిజాయితీ, ప్రేమ, నమ్మకంతో జీవించడం నిజమైన విజయమని గుర్తుపెట్టుకోవాలి.

# పట్టా బద్రుల ఓటర్ల సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘు నందన్ రావు

- పట్టా బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించి విజయం సాధించాలి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి






**కబురు న్యూస్, దినపత్రిక ఉమ్మడి మెదక్ జిల్లా ఫిబ్రవరి 14,**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు ప్రాంతంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అధ్యక్షతన పఠాన్ చేరు అసెంబ్లీలో శ్రీ కన్వెన్షన్ హాల్ లో జరిగిన పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులుకిషన్ రెడ్డి,మెదక్ ఎం.పీ.రఘునందన్ రావు, ఈ సందర్భంగా మాట్లాడుతూపట్టా బద్రుల ఎం.ఎల్.సి అభ్యర్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కష్టపడి భారతీయ జనతా పార్టీ ద్వారా ప్రచారం నిర్వహించి పూర్తిస్థాయిలో ఎం ఎల్ సి పట్టభద్రుల ఎలక్షన్లో భారీ విజయం సాధించాలని, ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై ప్రచారంలో భాగస్వామ్యులై గొప్ప విజయాన్ని సాధించాలన్నారు, ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎం ఎల్ సి అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్స్ ఎం.ఎల్.సి. అభ్యర్థి కొమురయ్య , ఎం.ఎల్.సి. ఎన్నికల ఇంచార్జి చింతల రామచంద్రారెడ్డి, జిల్లా ఎం.ఎల్.సి ఎన్నికల ఇంచార్జి శిల్పారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదేల్లి రవీందర్, ఎడ్ల రమేష్,రాజేశ్వర్ రావు దేశ్ పాండే, ఎం.ఎల్.సి ఎన్నికల అసెంబ్లీ ప్రభారి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాప్ రెడ్డి, రాములు, వెంకట నరసింహ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం

## - స్పందించిన దాతలకు ధన్యవాదములు- క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్

**కబురు న్యూస్, రామగిరి ప్రతినిధి, ఫిబ్రవరి 14.**

రామగిరి మండలం రాంనగర్ లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన అన్నమల్ల విజయ్ కుమార్ కూతురు పెళ్లి విషయం మరియు వారి ఆర్థిక పరిస్థితి రత్నపుర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ దృష్టికి తీసుకురాగా సభ్యుల సహకారంతో పున్నం




మధుకర్ 1516, పల్లె ప్రతిమ పీవీరావు 1000, వెంకటేశ్వర్లు 1000, లక్ష్మీనారాయణ (ఎస్ ఎస్ ఓ) 1000, గంట వెంకటరమణ రెడ్డి 500, అసం తిరుపతి 500, దొడ్ల శ్రీనివాస్ 500, ఎల్ యు బి 500 రూపాయలను, బెల్లం జ్యోతి శ్రీనివాస్ చీర, సింగరేణి లైజార్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ మట్టేలను ఈరోజు క్లబ్ సభ్యుల చేతుల మీదుగా పెళ్లి కూతురు అంజలికి అందజేయడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ మరియు డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ విజయ కుమార్ కుటుంబ పరిస్థితిని లయన్స్ క్లబ్ దృష్టికి రాగానే సభ్యులతో చర్చించగా అందరూ సానుకూలంగా స్పందించి వారికి తోచినంత సహాయం అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి.

- ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి.
- ఏ. వెంకన్న సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు




**కబురు న్యూస్, రామగిరి ప్రతినిధి, ఫిబ్రవరి 14.**

శుక్రవారం రోజున సెంటనరీ కాలని లో సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈనెల 20న జరిగే చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 వాగ్దానాలను, 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20న హైదరాబాదులో నిర్వహించే భారీ నిరసన ప్రదర్శన,సభకు ప్రజలు భారీ ఎత్తున కదిలి జయప్రదం చేయాలని సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఏ వెంకన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏ వెంకన్న పాల్గొని మాట్లాడుతూ... కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పేదలందరికీ పక్కా గృహాలు,వ్వాలని, మహిళలకు 2500/-రూపాయలు ఇవ్వాలని అర్హులందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని,నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, వైద్య సమస్య పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు హై పవర్ వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టీ యు నాయకులు కే రాములు, సిహెచ్ చంద్రమౌళి, డి రవి, హెచ్ రాజు నాయక్ , ఎం లక్ష్మి , కే లక్ష్మి, యూ స్వప్న, కే స్వామి, ఏ లక్ష్మి, రుక్మిణి. తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన గాదె సుధాకర్:



**కబురు న్యూస్,పెద్దపల్లి జిల్లా అంతర్గాం:ఫిబ్రవరి 14:**

అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామం లో కొన్ని రోజుల క్రితం అనారోగ్యం తో మహమ్మద్ ఫరీదా మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మహ్మద్ ఫారిదా కి శ్రద్ధాంజలి ఘటించి, దశ- దిన కార్యక్రమనికి 25 కిలోల బియ్యంతో పాటుగా 5 లీటర్ల నూనె అందజేసిన గాదె సుధాకర్.ఈ కార్యక్రమం లో ముదిరాజ్ కుల పెద్దమనిషి ఐలవేణి లింగయ్య ,రాయిల్ల లింగయ్య, ఐలవేణి భీమయ్య, గాదె భూమయ్య, లగిశెట్టి శంకర్,ఉత్తమ్ పోచయ్య,స్ రమణయ్య, ఈర్ల మల్లేస్,మామిడాల రాయబోసు భాదిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు బాలాజీ దేవాలయానికి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్

## - ఆలయ అర్చకులు సీఎస్ రంగరాజన్ ని పరామర్శించారు

**కబురు న్యూస్, దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 14**







బాలాజీ స్వామికి, శివునికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు.ప్రపంచ మానవ కల్యాణాన్ని కోరుకునే గొప్ప దేశం భారతదేశం సనాతన ధర్మంతో,గొప్ప విశ్వాసాలతో వర్ధిల్లుతుంది. సర్వేజనే సుఖినోభవంతు అనుకునే దేశం.భారతదేశంలో అనేక రకాల వైవిధ్యాలు సంస్కృతి సంప్రదాయాలు విశ్వాసాలు ఉన్నాయి. ఎంతో మంది భక్తుల కోరికలు తీర్చే దేవాలయం చిలుకూరు బాలాజీ దేవాలయం.500 సంవత్సరాల క్రితం స్వయంభువుగా వెలసిన దేవాలయం.అనాదిగా వంశపారపర్యంగా ఇక్కడ పూజారులు స్వామివారికి సేవ చేసుకుంటూ వస్తున్నారు. కానీ మన సంస్కృతి సాంప్రదాయాలకు విరుద్ధంగా మనవాళ్లను హింసించే తీరు సభ్య సమాజమే అసహ్యించుకుంటుంది. తెలంగాణ పోలీస్ ఈ ఘటన ఎందుకు జరిగింది, ఎవరి ప్రోద్భలంతో జరిగింది, దీన్ని పర్యవసనాలు ఏంటి నిగ్గు తేల్చుతుందనినమ్ముతున్నానుఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భావిస్తున్నాను.ప్రజల విశ్వాసాలను నమ్మకాన్ని ప్రజల ఆలయాలను కాపాడాల్సిన కర్తవ్యం ప్రభుత్వం మీద ఉంది.రంగరాజన్ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అని ఎంపీ ఈటెల రాజేందర్ చెప్పారు

# బిసిలకు అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ..

= బి.సిలకు 42 శాతం విద్య ఉద్యోగ రాజకీయాల్లో అమలు చేయాలి.
= బి.సి వర్గాలకు బ్యాంకు లోన్లు సబ్సిడీ లు అధా యపన్ను మినహాయింపు చేయాలి.
= OBC మంత్రిత్వశాఖ శాఖను కేంద్రం ప్రభుత్వం ఒక ప్రత్యేక శాఖ ఎర్పాటు చేయాలి.
= కార్యనిర్వాహక న్యాయ శాఖల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి.
= బిసి సంఘాల రౌండ్ టెబుల్ సమావేశం తీర్మాణం.
= రామగుండం మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ గారు .

**కబురు న్యూస్, రామగుండం ఫిబ్రవరి, 14:**
తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బిసిలను అనుగదొక్కేందుకే కులగణన పేరుతో సర్వే చేపట్టిందని, ఈ సర్వేలో 5న్నరశాతం బిసిల జనాభా ను తగ్గించి 22 లక్షల మంది లెనట్టుగా చేసింది రెవంత్ రెడ్డి ప్రభుత్వమని కులగణన అంతా తప్పుల తడకని తెలంగాణ రాష్ట్రంలోని బిసిలకు న్యాయం జరిగేదాకా పోరాడుతామని రామగుండం మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారి అధ్యక్షతన బిసి కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పరిపాలనలో బిసిలకు అన్యాయం జరిగిందన్నారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కేసీఆర్ బిసిలకు ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పని చేశారన్నారు. బిసి బంధు పథకం ద్వారా అర్దిక భరోసా కల్పించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన పై బిసిలను వ్యతికేత రావడంతో ప్రభుత్వం మల్లి కుల గణన చేపట్టనుందన్నారు. బి.సిలకు 42 శాతం విద్య ఉద్యోగ రాజకీయాల్లో అమలు చేయాలని బి.సి వర్గాలకు బ్యాంకు లోన్లు సబ్సిడీ లు అధాయపన్ను మినహాయింపు చేయాలని,ఓబీసీ మంత్రిత్వశాఖ శాఖను కేంద్రం ప్రభుత్వం ఒక ప్రత్యేక శాఖ ఎర్పాటు చేయాలని, కార్యనిర్వాహక న్యాయ శాఖల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని, రాజ్యాంగ సవరణ చేసి 50 శాతం నిబంధన ఎత్తివేయాలని బిసి సంఘాల రౌండ్ టెబుల్ సమావేశం తీర్మాణం చేశారు. ఈ సమావేశం లో కుమ్మరి సంఘం నాయకులు ఇజ్జగిరి భూమయ్య మేదరి సంఘం నాయకులు రెడ్డి భాస్కర్ పిల్లి రమేష్ రజక సంఘం కనకరాజు ముదిరాజ్ సంఘం నాయకులు సదానందం ప్రశాంత్ ముదిరాజ్ పద్మశాలి సంఘం నాయకులు గుడెల్లి రాంచెందర్ అరే కటిక కిరన్ జీ క్రిస్టియన్ నాయకులు దివాకర్ గౌడ సంఘం నాయకులు మహేందర్ కుర్మ సంఘం నాయకులు సారన్న కోమురయ్య నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మందల వెంకటేష్ పోశం పెరుక సంఘం నాయకులు దండె మల్లేష్ విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు ఎలేశ్వరం వెంకటేష్ రాజన్నల సంఘ నాయకులు జక్కుల తిరుపతి గాండ్ల సంఘ నాయకులు ఉమాశంకర్ తో పాటు నాయకులు గోపు అయులయ్య యాదవ్ రాజయ్య బోడ్డుపల్లి శ్రీనివాస్ అచ్చే వేణు నూతి తిరుపతి నారాయణదాసు మారుతి సట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన కోరుట్ల ఎమ్మెల్యే.

.. వెల్లుల్లఎల్లమ్మసమస్యపై చర్చించిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్.

**కబురు న్యూస్, మెట్ పల్లి, ఫిబ్రవరి 14.**



హైదరాబాదులో దేవాదాయ శాఖ మంత్రి ఉండ సురేఖ ను శుక్రవారం కలిసి పలు సమస్యలపైచర్చించినట్లు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తెలిపారు.మెట్ పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామంలో గల ఎల్లమ్మ దేవాలయన్నీ గత 100 సంవత్సరాలుగా గ్రామ కమిటీ వారు పర్యవేక్షిస్తున్నారని అన్నారు.ఇట్టి దేవాలయాన్ని ఎండోమెంట్ లోకి తీసుకోవడం సరైన నిర్ణయం కాదని ఇట్టి విషయాన్ని పునరాలోచించి గ్రామ కమిటీకి అప్పజెప్పాలని దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖను కోరారు.ఇట్టి విషయంపై గ్రామస్తులంతా కలిసి ధర్నా నిర్వహించిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుక వెల్లినట్లు ఎమ్మెల్యే సంజయ్ అన్నారు.ఇట్టి విషయంపై స్పందించి వెల్లుల్ల దేవాలయాన్ని గ్రామ కమిటీకి అప్పజెప్పాలని మంత్రి కొండా సురేఖ కలిసి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ విన్నవించినట్లు తెలిపారు.

## అమరవీరులకు ఘన నివాళి



**కబురు న్యూస్, మల్లాపూర్ ఫిబ్రవరి 14**
ఫిబ్రవరి 14 పుల్వామా ఘటనలో అమరులైన భారత జవాన్లకు బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ మండల కేంద్రంలోని భరతమాత కూడలి వద్ద బజరంగ్దళ్ కార్యకర్తలు స్థానిక యువకులు ప్రజలు పెద్ద ఎత్తున కొవ్వొత్తులతో అమర్ జవాన్లకు నివాళులు అర్పించారు ఇట్టి కార్యక్రమంలో దేవదాయ కమిటీ చైర్మన్ సంఘ గంగరాజం అశ్విన్కుమార్ గుప్తా ముత్యాల చంద్రశేఖర్ పుప్పాల మహేష్ అడగట్టు ప్రసాద్ బజరంగ్దళ్ కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు

## బోయవాడ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో సుజిత్ రావు.



**కబురు న్యూస్, మెట్ పల్లి, ఫిబ్రవరి 14.**
మెట్ పల్లి పట్టణం లో బోయవాడ లో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం లో శుక్రవారం టీపీసీసీ డెలికేట్ సుజిత్ రావు పాల్గొన్నారు . ఈ సందర్భంగా సుజిత్ రావు మాట్లాడుతూ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు . సుజిత్ రావు తో పాటు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఆలయ కమిటీ పెద్ద మనిషి నాగయ్య,ఆలయ అర్చకులు , మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,కోరుట్ల నియోజకవర్గ ఎన్ ఎఫ్ యు ఐ ఐవర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,మెట్ పల్లి ఎన్ ఎస్ యు ఐవైస్ ప్రెసిడెంట్ సమీర్ సర్కార్,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్,టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,కల్లెడ గంగాధర్,బైండ్ల శ్రీకాంత్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి మెంబర్ షిప్ లో పాల్గొని ఆర్థిక తోడ్పాటును అందించండి...

- కార్మికులకు ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం పిలుపు.

**కబురు న్యూస్, రామగుండం ఫిబ్రవరి, 14:**



సింగరేణి వ్యాప్తంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి యూనియన్ కు మెంబర్ షిప్ సేకరించె కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ ఇంక్లైన్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొన్న ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ ఆరెల్లి పోషం. అధిక సంఖ్యలో మెంబర్ షిప్ చేయాలని ఆయన గని పిట్ కమిటి నాయకులకు సూచించారు. సింగరేణి లో నిరంతరం కార్మిక వర్గ సంక్షేమం కోసం వారి హక్కుల సాధన కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్న ఏఐటియుసి కి కార్మిక వర్గం అధిక సంఖ్యలో యూనియన్ మెంబర్ షిప్ లో పాల్గొని ఆర్థిక తోడ్పాటును అందించాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశల నరేశ్, నాయకులు చెప్యాల భాస్కర్, పొన్నం రంజిత్, ఎం.డి.రియాజ్, సాయి క్రిష్ణ , అంగిడి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి సమస్య ఎదుర్కోవడానికి రామగుండం నగర పాలక సంస్థలో వేసవి కార్యాచరణ ప్రణాళిక...

**కబురు న్యూస్, రామగుండం ఫిబ్రవరి, 14:**



నీటి ఎద్దడి సమస్య ఎదుర్కోవడానికి జిల్లా కలెక్టర్ , రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాలతో రామగుండం నగర పాలక సంస్థ అధికారులు వేసవి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అమలు చేస్తున్నారు. ప్రధానంగా పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా లేని ప్రాంతాలపై దృష్టి సారించారు. ఈ మేరకు పదిహేనవ ఆర్థిక సంఘం అన్ టైడ్ గ్రాంట్స్ ఒక కోటి రూపాయలు కేటాయించగా రూ 50లక్షల అంచనా వ్యయం తో పైప్ లైన్ల నిర్మాణం , రూ 30లక్షల అంచనా వ్యయంతో లీకేజీల అరెస్ట్ , రూ 20 లక్షల అంచనా వ్యయంతో బోర్ వెల్ మెటీరియల్ కొనుగోలు చేసి పాడై పోయిన బోర్లను ఉపయోగంలోకి తీసుకురావడం వంటి పనులను చేపడుతున్నారు. రామగుండం పట్టణం , పి కె రామయ్య కాలనీ , సప్తగిరి కాలనీ తదితర ప్రాంతాల్లో పనులు చేపడుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.


## విధులను బహిష్కరించిన మెట్ పల్లి బార్అసోసియేషన్.



**కబురు న్యూస్, మెట్ పల్లి, ఫిబ్రవరి 14.**
రంగారెడ్డి జిల్లా కోర్టులో మహిళా జడ్జి పై దాడి నిరసిస్తూ శుక్రవారం మెట్పల్లి బార్ అసోసియేషన్ సభ్యులు మెట్పల్లి కోర్టులో తమ విధులను బహిష్కరించారు. న్యాయం చెప్పే జడ్జిపైని దాడి చదివితే సామాన్యుల పరిస్థితి ఎలా అని మండిపడ్డారు.

## మల్లన్న జాతర మహొత్సవం కార్యక్రమం లో పాల్గొన్న సుజిత్ రావు .

**కబురు న్యూస్, మెట్ పల్లి, ఫిబ్రవరి 14.**




మెట్ పల్లి మండలం ఆత్మకూర్ గ్రామం లో శుక్రవారంమల్లన్న జాతర మహొత్సవం లోటీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావుపాల్గొని స్వామి వారిని దర్శించుకునారు. ఈ సందర్భంగా సుజిత్ రావు మాట్లాడుతూ మీ గ్రామంలో మల్లన్న జాతర మహొత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని మీ గ్రామ అభివృద్ధి కొరకు ఏసమయంలోనైనా నన్ను వచ్చి కలవచ్చు అని ఈ సందర్భంగా తెలిపారు .టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు తో పాటుమెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, దేవాదాయ కమిటీ చైర్మన్ మహిపాల్,వైస్ చైర్మన్ చానమనేని బాల్ రాజ్,మాజీ సర్పంచ్ పాలేపు. రాజన్నా,పవన్,అంజయ్య,మహేష్,స్వామి,టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా ,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్, కోరుట్ల నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,కల్లెడ గంగాధర్,బైండ్ల శ్రీకాంత్ ,సమీర్ సర్కార్ దేవాదాయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం

**కబురు న్యూస్, నిజాంపేట్...**
నిజాంపేట మండల పరిధిలోగల చల్మెడ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నాడు స్వయం పరిపాలన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఐదో తరగతి విద్యార్థులె ఉపాధ్యాయులుగ అన్ని తరగతుల్లో విద్యాబోధన చేశారు. వీరిలో ప్రధానోపాధ్యాయులుగా ప్రేమ్ కుమార్, ఎంఈఓ గా రిషిక, డీఈవోగా భరత్ తేజ, మహిళా ఉపాధ్యాయులుగా అనూష, శరణ్య, నవనీత అలాగే తరగతి ఉపాధ్యాయులుగా చరణ్, నితీష్, రంజిత్ పీఈటీలుగా రుత్విక్, శ్రీవర్ధన్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, ఉపాధ్యాయ బృందం మోహన్, మమత, జ్యోతిలక్ష్మి, నవీన్ రత్నాకర్, మమత పాల్గొన్నారు.

## మల్లన్న కు ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు .

**కబురు న్యూస్, మెట్ పల్లి, ఫిబ్రవరి 14.**



జగిత్యాల జిల్లాకోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహిస్తున్నారు ఈ ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం పత్రిక విలేకరులతో మాట్లాడుతూకోరుట్ల నియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో తు లతూగాలని ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో జీవించేలా ఆశీర్వదించాలని ఆ మల్లికార్జున స్వామిని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, మెట్టుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం ,రాజోజి భూమయ్య, పిడుగు తిరుపతిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు



# టీజర్‌తో నాని!

కబురు సినిమా ఫిబ్రవరి14:
కథానాయకుడు నాని హ్యాట్రిక్ విజయాలతో ఫుల్ జోష్‌లో ఉన్నారు. ఇప్పుడీ జోరులోనే 'హిట్: ది థర్డ్ కేస్' చిత్రీకరణను పరుగులు పెట్టిస్తున్నారు. 'హిట్' ఫ్రాంఛైజీలో భాగంగా శైలేశ్ కొలను తెరకెక్కిస్తున్న చిత్రమిది. వాల్‌పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్ పతాకాలపై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. శ్రీనిధి శెట్టి కథానాయిక. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా.. ప్రస్తుతం ఓ భారీ యాక్షన్ షెడ్యూల్ చిత్రీకరణ చేసుకుంటోంది. దీనిలో భాగంగా నానిపై రాత్రి వేళ వచ్చే పోరాట ఘట్టాన్ని తెరకెక్కిస్తున్నారని తెలిసింది. ఈనెల 24న ఆయన పుట్టినరోజు సందర్భంగా టీజర్‌ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం . నాని ఈ క్రైమ్ థ్రిల్లర్‌లో అర్జున్ సర్కార్ అనే శక్తిమంతమైన ఐపీఎస్ అధికారిగా కనువిందు చేయనున్నారు. ఈ చిత్రం మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాకి మిక్కీ జె మేయర్ సంగీతమందిస్తున్నారు. సాను జాన్ వర్గీస్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు

# కథ బాగుంటే బామ్మ పాత్ర అయినా చేస్తా: రష్మిక

కబురు సినిమా ఫిబ్రవరి14:
అగ్రహీరోల సరసన నటిస్తూ వరుస విజయాలను తన ఖాతాలో వేసుకుంటున్నారు నటి రష్మిక. తాజాగా 'ఛావా'తో ప్రేక్షకులను పలకరించి మెప్పించారు. ఈ సినిమా విడుదల నేపథ్యంలో ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తాను జీవితాన్ని సీరియస్‌గా తీసుకోనని.. ఏదో శక్తి తనను నడిపిస్తుందని నమ్ముతానని చెప్పారు."ప్రతి దాని గురించి ఆలోచించడం ప్రారంభిస్తే జీవితం చాలా కష్టతరమవుతుంది. అందుకే నేను దేన్నీ సీరియస్‌గా తీసుకోను. కాలంతోపాటు ముందుకు సాగుతాను. నిజాయతీగా నా పని చేసుకుంటూ పోతాను. ఎవరైనా సినిమా కోసం సంప్రదించినప్పుడు కథకు ప్రాధాన్యమిస్తా. కథ బాగుంటే నలుగురు పిల్లల తల్లిగానైనా నటిస్తాను. బామ్మ పాత్ర చేయడానికి కూడా వెనుకాడను. కథ నచ్చి అందులో నేను భాగం కావాలనుకున్నప్పుడు ఇలాంటి పట్టింపులు ఉండవు. నా సినిమాల విజయం వెనక ఎలాంటి ప్రణాళికలు లేవు. అదృష్టవశాత్తూ అవి ప్రేక్షకాదరణ పొందుతున్నాయంతే. అలాంటి గొప్ప కథల్లో భాగం కావడం నా అదృష్టం. ప్రేక్షకులు ఆ పాత్రల్లో నన్ను ఇష్టపడుతున్నందుకు ఆనందంగా ఉంది. సినిమాల విజయం మన చేతిలో ఉండదు" అని చెప్పారు.ఇక తన తాజా చిత్రం 'ఛావా' గురించి రష్మిక మాట్లాడుతూ.. "హీరోలందరూ ఇలాంటి కథలో భాగం కావాలని కోరుకుంటారు. ఛత్రపతి శివాజీ మహారాజ్, ఆయన కుమారుడు శంభాజీ మహారాజ్ గురించి మనం పుస్తకాల్లో చదివినప్పుడు భావోద్వేగాలు తెలియవు. వారి జీవితాలను తెరపై చూస్తున్నప్పుడు కళ్లకు కట్టినట్లు అనిపిస్తాయి. అలాంటి గొప్ప వారి వల్లే మనం ఈరోజు దేశంలో ఉండగలుగుతున్నాం. 'ఛావా'లో యేసుబాయిగా నటించే అవకాశం వచ్చినందుకు నిజంగా గర్వపడుతున్నాను. ఇలాంటి మహారాణి పాత్రలో నటిస్తానని ఎప్పుడూ అనుకోలేదు. చాలా సంతోషంగా ఉంది" అని అన్నారు.ప్రస్తుతం రష్మిక రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో 'ది గర్ల్‌ఫ్రెండ్', సల్మాన్‌ఖాన్-మురుగదాస్ కాంబినేషన్‌లో రూపొందుతున్న 'సికిందర్', అలాగే ధనుష్-శేఖర్ కమ్ముల ఫిల్మ్ 'కుబేర' చిత్రాల్లో నటిస్తున్నారు.



# బాలీవుడ్ ఆ విషయంలో విఫలమైంది: పంకజ్ త్రిపాఠి

కబురు సినిమా ఫిబ్రవరి14
'మీర్జాపూర్'తో అన్ని భాషల్లోనూ అభిమానులను సొంతం చేసుకున్నారు బాలీవుడ్ నటుడు పంకజ్ త్రిపాఠి . ఇందులో కలీన్ భయ్యాగా నటించి మెప్పించారు. తాజాగా ఆయన బాలీవుడ్ గురించి చేసిన వ్యాఖ్యలు వైరలవుతున్నాయి. ప్రేక్షకులను ఎప్పటికీ గుర్తుండిపోయే కథలను తెరకెక్కించడంలో బాలీవుడ్ విఫలమైందన్నారు."ప్రేక్షకుల మదిలో నిలిచిపోయే సినిమాలను రూపొందించాలి. 90ల్లో అలాంటి కథలే ఎక్కువగా తెరకెక్కాయి. వాటికి ప్రేక్షకులు కనెక్ట్ అయ్యేవారు. ఆ సినిమాలను కుటుంబసమేతంగా చూసి ఆనందించేవారు. ఆ మ్యాజిక్ ఇప్పటి కథల్లో లేదు. వినోదం కోసం సినిమాలను చూస్తున్నారంతే గానీ.. పాత్రలతో కనెక్ట్ కావడం లేదు. కథలో బలం ఉంటే ఆ సినిమా ఎన్నిసార్లు రిలీజ్ చేసినా హిట్ అవుతుంది. నేను నటించిన 'బరేలీ కీ బర్ఫీ' చిత్రం ఇటీవల కూడా రీరిలీజై మరోసారి ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంది" అని గుర్తుచేశారు.



ఒకే జానర్‌లో సినిమాలు తీసినా అవి విజయం సాధించవని పంకజ్ త్రిపాఠి అన్నారు. "గతంలో హారర్ జానర్‌లో విడుదలైన 'స్త్రీ' గొప్ప విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ తర్వాత అదే జానర్‌లో ఎన్నో చిత్రాలు తెరకెక్కాయి. ఒక సమయంలో ప్రేక్షకులు వాటిని చూసి భయపడలేదు.. నవ్వుకున్నారు. ప్రయోగాత్మక సినిమాలను తెరకెక్కించలేకపోతే ప్రేక్షకులు విసుగు చెందుతారు" అని పంకజ్ త్రిపాఠి చెప్పారు. మీర్జాపూర్ తర్వాత తనకు కలీన్ భయ్యా లాంటి పాత్రలు ఎన్నో వచ్చాయని చెప్పిన ఆయన వాటిని తిరస్కరించినట్లు తెలిపారు.ఇక యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన మీర్జాపూర్ సిరీస్ త్వరలోనే సినిమాగా రానుంది. పంకజ్ త్రిపాఠి, శ్వేతా త్రిపాఠి, దివ్యేందు శర్మ, అలీ ఫజల్, శ్రియ పిల్గోంగర్, హర్షిత గౌర్ తదితరులు నటించిన ఈ సిరీస్ మూడు భాగాలుగా వచ్చి అలరించింది. వీటికి భారీ వ్యూస్ రావడంతో నాలుగో భాగాన్ని సినిమాగా తెరకెక్కించనున్నారు.



# మరో జన్మంటే.. నీ హృదయంగా పుడతా: నటికి ఆర్థిక నేరగాడు ప్రేమలేఖ

కబురు సినిమా ఫిబ్రవరి14:
ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ కు.. జైలు శిక్ష అనుభవిస్తోన్న ఆర్థిక నేరగాడు సుఖేశ్ చంద్రశేఖర్ ప్రేమలేఖ రాశాడు. మరో జన్మంటే ఆమె హృదయంగా పుట్టాలనుందని అన్నాడు. ఆమెకు ప్రైవేట్ జెట్‌ను కానుకగా ఇస్తున్నట్లు తెలిపాడు. "బేబీ.. హ్యాపీ వాలంటైన్స్ డే. ఈ సంవత్సరం మనకు ఎంతో సానుకూలంగా, ప్రత్యేకమైన విషయాలతో ప్రారంభమైంది. జీవితాంతం ప్రేమికుల రోజును మనం సెలబ్రేట్ చేసుకోవడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాం. జాకీ.. నిజంగానే నాకు నువ్వంటే ఎంతో ఇష్టం. ఈ ప్రపంచంలోనే అద్భుతమైన ప్రియురాలివి. పిచ్చివాడిలా నిన్ను ప్రేమిస్తున్నా.వృత్తిపరమైన పనుల రీత్యా నువ్వు వివిధ దేశాలకు ప్రయాణిస్తుంటావు. అందుకే నీకు ఒక ప్రైవేట్ జెట్‌ను కానుకగా ఇస్తున్నా. నీ పేరులోని తొలి అక్షరాలు ఆ జెట్‌పై రాసి ఉంటాయి. అదే విధంగా నీ పుట్టిన రోజు తేదీతో రిజిస్ట్రేషన్ నంబర్ తీసుకున్నా. ఈ జెట్‌లో ఇకపై నీ ప్రయాణాలు సౌకర్యంగా జరుగుతాయి. నాకున్న కోరిక ఒక్కటే. నాకంటూ మరో జన్మ ఉంటే.. నీ హృదయంగా పుట్టాలని ఉంది. ఆవిధంగా నీ గుండె చప్పుడు అవుతా. నీలాంటి అందమైన, అద్భుతమైన మనిషిని ప్రియురాలిగా కలిగి ఉన్నందుకు ఈ భూమ్మీద అదృష్టవంతుడిని నేనే" అని సుఖేశ్ రాసుకొచ్చాడు.సుఖేశ్ 2020 జూన్ నుంచి మే 2021 వరకు మొబైల్ ఫోన్లు, వాయిస్ మాడ్యూలర్లు వినియోగిస్తూ ర్యాన్‌బ్యాక్సీ మాజీ యజమాని శివీందర్ సింగ్ భార్య అదితి సింగ్‌కు ఫోన్లు చేశాడు. లా సెక్రటరీ అనూప్‌కుమార్‌గా పరిచయం చేసుకొన్నాడు. ఆమె భర్తకు బెయిల్ ఇప్పిస్తానని రూ.200 కోట్లకుపైగా వసూలు చేశాడు. ఈ కేసులో పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. ఈ క్రమంలోనే అతడు జాక్వెలిన్‌తో క్లోజ్‌గా ఉన్న ఫొటోలు బయటకు వచ్చాయి. ఆమె తన ప్రియురాలని పేర్కొన్నాడు. మరోవైపు సుఖేశ్ చంద్రశేఖర్ తన జీవితాన్ని నరకప్రాయం చేశాడని జాక్వెలిన్ ఫెర్నాండెజ్ వాపోయింది. అతడు తన జీవితంతో ఆడుకొని కెరీర్‌ను నాశనం చేశాడని న్యాయస్థానం ఎదుట వాంగ్మూలం ఇచ్చింది. ఇంత జరిగినా సుఖేశ్ మాత్రం జాక్వెలిన్‌కు జైలులో నుంచే ప్రేమ లేఖలు రాస్తున్నాడు. ప్రతి పండుగకు లేఖ పంపిస్తున్నాడు. క్రిస్మస్ కానుకగా పారిస్‌లో ఒక వైన్ యార్డ్‌నే కానుకగా ఇస్తున్నట్లు తెలిపాడు.



# ఒకొక్కరూ ఒక్కో రకం పంథాలో!

కబురు సినిమా ఫిబ్రవరి14:
అగ్ర తారలకి కథల కొరత తీరిపోయింది. పలు భాషల నుంచి పలు రకాల కథలు సిద్ధమై ముందుకొస్తున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో సినిమాలు విడుదలవడం... విజయవంతంగా ప్రదర్శితం కావడం మొదలయ్యాకే ఇదంతా. ఇదివరకు ఒక్క భాషలోని దర్శకులే ఆయా కథానాయకుల కోసం కథలు సిద్ధమయ్యేవి. ఎప్పుడో కానీ పొరుగు భాషల నుంచి కథలు వచ్చేవి. కానీ ఈ మధ్య మన హీరోల కోసం పొరుగు భాషల్లోనూ కథలు విరివిగా సిద్ధం అవుతున్నాయి. రామ్‌చరణ్ 'ఆర్ఆర్ఆర్' సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల మనసుల్ని గెలిచారు. అప్పట్నుంచి ఆయనపై ఇతర భాషల దర్శకుల దృష్టి కూడా పడింది. ప్రస్తుతం మూడు భాషల నుంచి మూడు రకాల కథల్ని సిద్ధం చేసుకుని, రామ్‌చరణ్‌కి వినిపించేందుకు దర్శకులు సిద్ధమైనట్టు తెలుస్తోంది. బాలీవుడ్ దర్శకుడు, 'కిల్' సినిమాతో విజయాన్ని అందుకున్న నిఖిల్ నగేశ్ భట్... రామ్‌చరణ్ కోసం కథ సిద్ధం చేసినట్టు సమాచారం. అది పౌరాణిక నేపథ్యంలో సాగే కథ అనే ప్రచారం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది . అలాగే 'హాయ్ నాన్న' ఫేమ్ శౌర్యువ్ కూడా తన శైలిలో ఓ కథని సిద్ధం చేశారని, అది రామ్‌చరణ్ కోసమే అనేది టాలీవుడ్ వర్గాలు చెబుతున్న మాట. తమిళం నుంచీ ఓ ప్రముఖ దర్శకుడు... రామ్‌చరణ్‌కి కథ వినిపించనున్నారని సమాచారం.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com